



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 243 | ది. 4-12-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 243 | Date : 4-12-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


## ఇకపై 'లోక్ భవన్' గా రాజ్ భవన్

**విజయవాడ, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వ హెూం మంత్రిత్వ శాఖ నుండి అందిన ఆదేశాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ 'రాజ్ భవన్, ఆంధ్రప్రదేశ్' పేరును 'లోక్ భవన్, ఆంధ్రప్రదేశ్' గా మార్చడానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు.

# వ్యవసాయం లాభసాటికి పంచసూత్రాలు

- ఆహార అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు ఉండాలి
- వ్యవసాయ అనుబంధ రంగాలపైనా రైతన్నలు దృష్టి పెట్టాలి
- అంతర పంటలతో అధిక ఆదాయం
- విద్యుత్ ఛార్జీలు పెంచబోం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు...ఖజానా ఖాళీ చేశారు
- రైతన్నా..మీకోసం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అంతరపంటల పరిశీలన, మేలు సాగు విధానాలు పాటిస్తున్న రైతులకు సీఎం సన్మానం





**నల్లజర్ల,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంచసూత్రాలపై అవగాహన కల్పించేందుకే రైతన్నా...మీకోసం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో రైతన్నా...మీ కోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వ్యవసాయ యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. అంతకముందు అక్కడి రైతులు సాగు చేస్తున్న అంతర్ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ...' వ్యవసాయమే మన బలం. రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయ, అనుబంధ రంగాలపైన ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే సాగును లాభసాటి చేసేందుకు మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



**వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి..** మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. వ్యవసాయం లాభసాటిగా మారాలి. రైతుకు గిట్టుబాటు ధర రావాలి. తెలంగాణలో 60 శాతం సర్వీస్ సెక్టార్ ఉంది. అక్కడ వ్యవసాయంలో వచ్చే ఆదాయం 14 శాతంగా ఉంది. వ్యవసాయం, అనుబంధ రంగాలు మన రాష్ట్ర GSDP లో 34 శాతం వాటా కలిగి ఉన్నాయి. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైనా దృష్టి పెట్టాలి. అలాగే భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారలో కలుపుతాం. పెన్నాకూ తీసుకెళతాం. ఈ ఏడాది 7 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోయింది. కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయింది. ఇందులో 200 టీఎంసీల నీరు మనం వాడుకోగలిగితే కరువు అన్నమాటే వినపడదని సీఎం అన్నారు.

**కృష్ణా-గోదావరి అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు..** భూమినే జలాశయంగా చేసి భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. పోలవరం రైట్ కెనాల్ నుంచి నీరు ఇస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. రాష్ట్రమంతటా డిసెంబర్ 1 నాటికి 6.8 మీటర్ల భూగర్భ జలాలు రాగా తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్లు ఉన్నాయి. అందుకు ఇక్కడున్న భూమే కారణం. కరువు ఎక్కువగా ఉండే సీమలోని నంద్యాల జిల్లాలో 4 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రం మొత్తం మీద తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాలో భూగర్భ జలాలు తగ్గాయి. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. ఈ రెంటిని అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం. ఈ ఏడాది రిజర్వాయర్లలో 900 టీఎంసీల నీరు ఉంది. 700 టీఎంసీల వరకూ భూగర్భ జలాలు ఉన్నాయి. 20 లక్షల పంప్ సెట్లు ఉన్నాయి. సాగు, తాగుతో పాటు పరిశ్రమలకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**డిమాండ్ ఉన్న పంటల సాగుతో ఆదాయం..** రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి. వినూత్న పద్దతుల్లో విభిన్న పంటలు పండించాలి. ఏ పంటలకు డిమాండ్ ఉంది, ఎక్కడ మార్కెట్ ఉంది, సాగులో కొత్త పద్దతులు ఏంటి అనే వాటిపై రైతులకు అవగాహన రావాలి. వ్యవసాయ రంగాన్ని రీ-ఓరియేంటేషన్ చేస్తాం. యూనివర్సిటీల్లో చేస్తున్న పరిశోధనలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి. పామాయిల్ సాగులో టెక్నాలజీ ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. ఆనాడు పామాయిల్ సాగును ఎన్టీఆర్ ప్రోత్సహించారు. సాగు కోసం మొదటిసారిగా మలేషియా నుంచి మొక్కలు తెప్పించారు. నేడు ప్రపంచీకరణతో మొత్తం మారింది. ఎక్కడో ఉక్రెయిన్ లో జరిగిన యుద్ధం మన పంటలపై ప్రభావం చూపుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు కోపం వస్తే మన రొయ్యి ఎగిరిపోయే పరిస్థితి వచ్చింది. ఇథనాల్ తయారీ కోసం కేంద్ర ప్రభుత్వాలు మొదట మొక్కజొన్న సాగును ప్రోత్సహించాయి. తర్వాత పాలసీ మారడంతో ఇథనాల్ తయారీకి 40 శాతం వరి నూకలు, 60 శాతం జొన్నలు వాడుతున్నారు. దీంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గి రైతులు నష్టపోయారు. అలాగే డిమాండ్ ఉందని హెచ్డీ బర్లీ పొగాకు భారీగా సాగు చేశారు. తర్వాత మార్కెట్ పడిపోయింది. అంతర్ పంటలు వేసిన రైతులకు లాభాలు వస్తున్నాయి. ఎరువుల వాడకం ఎక్కువగా ఉంటే ఖర్చు పెరిగిపోతుంది.

# లాంఛనంగా మొదలైన ఉద్భవ్-2025 ఉత్సవాలు

- ప్రారంభించిన కేంద్రమంత్రి జువల్ ఓరమ్
- కేవీ, సైనిక్, నవోదయ స్కూళ్ల తరహాలో ఈఎంఆర్ఎస్ ల అభివృద్ధి
- గిరిజన చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలి
- ఉద్భవ్-2025 వేడుక కాదు..గొప్ప మార్పుకు వేదిక : ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి
- తెలుగులో పలకరించి, ప్రసంగించిన కమిషనర్ అజిత్ కుమార్ శ్రీవాత్సవ
- ఉద్భవ్-2025ను నిర్వహిస్తున్నందుకు గర్విస్తున్నాం :గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్



**అమరావతి, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** గిరిజన విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలు కూడా నేర్చుకోవాలని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ వెల్లడించారు. ఈఎంఆర్ఎస్ బాలబాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతిలోని కేఎల్ యూనివర్శిటీ వేదికగా ఉద్భవ్-2025 వేడుకలను కేంద్రమంత్రి తొలిరోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాష కూడా ముఖ్యమే అన్నారు. గిరిజన వ్యవహారాల శాఖకు వాజ్ పేయి హయాంలో నామకరణం జరిగిందని ప్రస్తావించారు. గత ఐదేళ్లు జరిగిన గిరిజన సంస్కృతి ఉత్సవాల సమయంలోనూ తానే కేంద్రమంత్రిగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జవహర్ లాల్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్ల తరహాలోనే ఈఎంఆర్ఎస్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి ఓరమ్ స్పష్టం చేశారు. క్రీడల్లో కూడా గిరిజన విద్యార్థులు మెరుస్తున్నారన్నారు. ఉద్భవ్ అంటే హృదయాంతరాల నుంచి బయటకి తీయడం అనే అర్థం అన్నారు. అందుకే ఈ ఉత్సవాలకు ఆ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంతో కష్టపడి ఉత్సవాలలో లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తోన్న ఏపీ ప్రభుత్వం, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్ లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా 6వ జాతీయ ఈఎంఆర్ఎస్ సంస్కృతి, సాహిత్య, కళా ఉత్సవాన్ని జువల్ ఓరమ్ ఆవిష్కరించారు. అనంతరం కేంద్రమంత్రి జువల్ ఓరమ్ ని రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి సన్మానించారు. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఆయనకు బహూకరించారు. అంతకుముందు ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్ర మంత్రి ఓరమ్ ను ఈఎంఆర్ఎస్ విద్యార్థులు గిరిజన సంప్రదాయ నృత్యాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఆయన సభా ప్రాంగణం వద్ద గిరిజన సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. బొమ్మలను పరిశీలించారు. విల్లును పట్టుకుని బాణాన్ని ఆకాశానికి ఎక్కుపెట్టి కేంద్రమంత్రి ఓరమ్ సందడి చేశారు. అక్కడే ఏర్పాటైన గిరిజనుల ఉత్పత్తిగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన అరకు కాఫీ స్టాల్ ను సందర్శించారు. దాంతో పాటు గిరిజనుల ఉత్పత్తి అయిన తేనే బాటిళ్లను పరిశీలించారు.

**ఉద్భవ్-2025 వేడుక కాదు..గొప్ప మార్పుకు వేదిక : ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి**

ఉద్భవ్-2025 అంటే వేడుక కాదు..గొప్ప మార్పుకు వేదిక అని ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. చిన్నారులలోని ప్రతిభ, సృజనాత్మకతను బయటకి తీసి విశ్వాసం నింపాలనేదే లక్ష్యమన్నారు. కొత్త పరిచయాలు, కొత్త సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం ఈ ఉత్సవం వల్ల సాధ్యపడుతుందన్నారు. 405 ఈఎంఆర్ఎస్ స్కూళ్ల నుంచి 1647 మంది తరలివచ్చారని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఇంత పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొనే వేదిక ఏపీ కావడం సంతోషకరమన్నారు. 110 మంది ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

# అన్నదాత మోములో చిరునవ్వే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

- కూటమి ప్రభుత్వంలో రైతే - రాజు
- రూ. 31.85 కోట్ల పంట నష్ట పరిహారానికి నివేదిక
- కందుల పాలెంలో రైతన్నా మీకోసం.
- పంచ సూత్రాలతో రైతులకు ఆర్థిక ప్రగతి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.





**రామచంద్రపురం, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** అన్నదాతల మోముల్లో చిరునవ్వులే ఈ దేశానికి నిజమైన సిరి సంపదలు అని, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని,ఆధునిక పద్ధతుల ద్వారా ప్రకృతి సేద్యాన్ని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం రూరల్ మండలం కందులపాలెం లో జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని అన్నదాతలతో మాట్లాడారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాలతో అన్నదాతలకు అండగా నిలవడానికి రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల సంభవించిన ముంథా తుఫాన్ వల్ల రామచంద్రపురం నియోజవర్గంలో 31,500 రైతులకు గాను రూ. 31.85 కోట్ల మేర నష్టం వాటిలినట్లు ప్రభుత్వానికి నివేదిక పంపమన్నారు. అలాగే ధాన్యం కొనుగోలుకు రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి 4 నుంచి 24 గంటలలోపు రైతుల అకౌంట్లో సొమ్ము చెల్లిస్తున్నామన్నారు. సేంద్రీయ వ్యవసాయంతో భూసార పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా లభిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామన్నారు. రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని, వ్యవసాయాధికారులు సూచించిన విషయాలను జాగ్రత్తగా పాటించి వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఎ ఏం సి చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్ మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో పీఎం కిసాన్ పథకంతో ఇప్పటికే రూ.14వేలు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.13,500 మాత్రమే ఇచ్చి జగన్ ఇచ్చినమాట తప్పారని గుర్తు చేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడంలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వైట్ల శ్రీనివాసరావు(రాజబాబు) తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, సర్పంచ్ పెంకె కృష్ణవేణి, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు బలుసు శివప్రసాద్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకే సాంబశివరావు, ఏఎంసీ డైరెక్టర్లు రాఘవేంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ గుత్తుల అచ్యుత వేణి,వయిట్ల గజలక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆలోచనలకు.. ఆచరణకు పొంతన లేకుండా పోతుందా..?



**అమరావతి,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలల రాజధాని "అమరావతి" అనుకున్న సమయానికి పూర్తి అయ్యే అవకాశాలు మాత్రం కనిపించడం లేదనీ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అనేక ఇబ్బందులు భవన నిర్మాణాలకు ఆటంకంగా మారుతున్నాయి. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా ఏర్పాటయిన ఆంధ్రప్రదేశ్ కు అమరావతిని రాజధానిగా ఎంపిక చేశారు. అయితే వెంటనే అక్కడ సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ వంటి తాత్కాలిక భవనాలను నిర్మించారు. అయితే శాశ్వత భవనాలను నిర్మించాలన్న ఆయన ఆశలు తొలి టర్మ్ లో ఆయనకు అవకాశం చిక్కలేదు. డిజైన్లు ఖరారు చేయడానికే ఎక్కువ సమయం తీసుకోవడంతో ఈలోగా 2019 ఎన్నికల సమయం వచ్చేసింది. ప్రతిష్టాత్మకంగా తీసుకుని...2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అమరావతి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నారు. ఐదేళ్ల గ్యాప్ రావడంతో ప్రధాని మోదీని మరోసారి అమరావతికి రప్పించి ఆర్భాటంగా అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయించారు. కానీ పనులు ఒక అడుగు ముందుకు మూడగులు వెనక్కులా పనులు నడుస్తున్నాయి. మొత్తం 39, 700 ఎకరాలు సేకరించినా ఇప్పుడు రాజధానిలో దాదాపు 39 వేల ఎకరాలు పలు సంస్థ లకు కేటాయించారు. అయితే నిత్యం తుపానులు, వర్షాలతో అనుకున్నసమయానికి పనులు పూర్తి కావడం లేదు. 2028 మే నాటికి కి పూర్తి చేసేందు కు చంద్రబాబు షెడ్యూల్ పెట్టుకున్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA

IP : 64/2025

Between :

**Gudapati Venkata Siva Durga Prasad**

--------Petitioner

And

**Bezawada Raghavulu and another**

--------Respondents

**2nd Respondent :**

Kanakamedala Dharmendra, S/o Seshagiri rao, R/o Dr.No.32-13-53/50, Navodaya Colony, Sunnapubattila Center, Vijayawada - 520010.

పై నెంబరు IP ని Petitioner 1 and 2 Respondent ల పైన దాఖలు చేస్తూ, 1వ Respondent ను Insolvent గా Declare చేయమని మరియు ఇతర పరిహారములు కోరుచూ దాఖలు చేయగా, అందుపై IP లో 2వ Respondent కు Notice ల నిమిత్తం ది.07-01-2026నకు శ్రీ కోర్టు వారు వాయిదాగా వేసిఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం॥10.30ని॥లకు 2వ Respondent స్వయంగా కానీ, అడ్వకేట్ గారి ద్వారా కానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

// By Court Order //

**వాయిదా : 07-01-2026**

చిత్తగించవలెను.

**Chandu Nagaraju**
Petitioner తరపు
Advocate
Vijayawada

## దస్తావేజులు పోయినవి

**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, భారతీనగర్, శ్రీనివాసనగర్, ఎస్‌జిఆర్ నివాస్, ఫ్లాటు నెం.102, ఫ్లాటు నెం.318 కాపురస్తుడు బత్తి భాస్కరరావు గారి కుమారుడు బత్తి శివ వెంకట బాలబాలాజీ అను నా పేరిట విశాఖపట్నం జిల్లా, ఆనందపురం సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో నెం.2340/2011, 291/2020గా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ సేల్‌డీడ్ దస్తావేజులు కలిగిన కవర్‌ను మోటారుబైక్‌కు తగిలించుకొని, ది.16-11-2025వ తేదీన పటమట జంక్షన్ నుండి విజయవాడ నగరంలోకి వెళ్లు సందర్భంలో జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.**

**సెల్ నెం.9949277899**

# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

- వెల్ఫేర్ సెక్రటరీ, సత్యానంద్ ఈవో, పీఆర్డి లపై మండి పడ్డ మంత్రి



**నూజివీడు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి,ఆగిరపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలో రైతన్నా మీకోసం పర్యటనలో భాగంగా ప్రజల నుండి అర్జీలను తీసుకొని సమస్యలను సంబంధిత అధికారులకు ఆదేశించి అక్కడికక్కడే పరిష్కరిస్తున్న మంత్రివర్యులకు ప్రజల నుండి కృతజ్ఞతలు,హర్షాలు తెలియ పరుస్తున్నారు. మంత్రివర్యుల కు అందిన అర్జీల్లో ముఖ్యంగా పింఛన్లు, ఇళ్ళ స్థలాలు, పొలం పాస్ పుస్తకాలు, గతంలో నిర్మించిన ఇళ్లకు బిల్లులు,రెవెన్యూ, విద్యుత్,వికలాంగుల పింఛను, తదితర ససస్యలను కార్యకర్తలు మంత్రి దృష్టికి తీసుకొని రాగా,సంబంధిత ప్రభుత్వ అధికారులకు సమస్యల గురించి ఫోన్లో వివరించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించిన మంత్రివర్యులు. వచ్చిన సమస్యలు మినిమం సమస్యలు 90 శాతం తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక స్థానాన్ని పొందిన మంత్రివర్యులకు కార్యకర్తలు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేస్తున్నారు. కొన్ని కొన్ని సమస్యల పరిస్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని మరియు ఎప్పటి లోపు సమస్య పరిష్కరించేది తెలియజేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రికి కార్యకర్తలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పింఛన్లు వివరాల కోసం వెల్ఫేర్ సెక్రటరీ ని మంత్రివర్యులు 3 సార్లు పిలువగా గైరాజరై అందుబాటులో లేకపోడంతో మండిపడ్డ మంత్రవర్యులు. మరియు ముసునూరు మండలంలో ఇంటి పన్ను ఇతర పన్నుల పై హెచ్చు తగ్గులపై ఫిర్యాదులు రాగా ఈవో, పీఆర్డి, లకి మెమో జారీ చేయమని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి, రఘు,వేణు, తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం శరీరానికే మనసుకు కాదు!!

● దివ్యాంగుల మనో ధైర్యం బలపడటానికి కృషి చేయాలి ● నేటి సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభసూచకం ● ఎన్టీపిసిలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ● ఎన్టీపిసి ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ ఎన్టీపిసి: డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**వైకల్యం శరీరానికే మనసుకు కాదు అని రామగుండం ఎన్టీపిసి ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత అన్నారు. ఈ మేరకు బుధవారం ఎన్టిపిసి కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఈడి సమంత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. దివ్యాంగుల మనో ధైర్యం బలపడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని సూచించారు. నేటి సమాజంలో దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉండడం శుభ సూచకమని తెలిపారు. దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలు ఉపేక్షించం!!

**హిందూ దేవుళ్ళపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**
**హిందూ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**భక్తి లేని కాంగ్రెస్ పార్టీని భవిష్యత్తులో తరిమికొట్టాలి**
**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**హిందూ దేవుళ్ళపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎట్టి పరిస్థితుల్లో సైతం ఉపేక్షించబోము అని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీని తగలబెట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ మీడియాతో మాట్లాడుతూ...... రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. హిందూ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తి లేని కాంగ్రెస్ పార్టీని భవిష్యత్తులో తరిమికొట్టాలి అని హిందూ ప్రజానీకానికి భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్, లక్ష్మీ నరసయ్య, రాకేష్, శ్రీనివాస్, పవన్, శివరామకృష్ణ, ఆకాష్, రమేష్, కృష్ణ, సతీష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు



**జవహర్ నగర్, డిసెంబర్ 03:(వార్తా ప్రభ)**ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 వ డివిజన్ వికలాంగుల కాలనీ లో సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్ వారి టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక వికలాంగులను ఏక దాటిపై సమావేశ పరిచి వారిని ఘనంగా శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగులైన టైగర్ నర్సిహ్మా, ఎర్ర యాదగిరి, టీవీ శ్రీను, పెట్రోల్ నర్సిహ్మా, సుమలత, ధనరాజు, రమేష్ గౌడ్, సమ్మయ్య, నాగ రాజు, బి. శ్రీనువాస్, అప్పారావ్, జనార్దన్, లింగం, మరియు స్థానిక వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూడిద వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఎవ్వరు కూడా మనస్థపానికి గురికాకూడదు అధర్య పడవద్దని వికలాంగత్వం శరీరానికి కానీ మనసుకు కాదు, అది ఒక దేవుడి అవతారం మాత్రమే ప్రతి ఒక వికలాంగుడికి ప్రభుత్వ పథకాలు మరియు ఇల్లు లేని వారికి సొంత ఇల్లు కల్పించే విధంగా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ విశ్వ కర్మ సంఘం అధ్యక్షులు బాచు పల్లి రమేష్ చారి, బాల వికాస జవహర్ నగర్ మహిళా అధ్యక్షురాలు ఎం.మంజుల రవి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం

**రాష్ట ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**కామారెడ్డి,డిసెంబర్ 03.(వార్తా ప్రభ)**స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార సరళి గురించి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ.కామారెడ్డి నియోజకవర్గంలో 80 శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గ్రామపంచాయతీ సర్పంచులుగా ఎన్నికవుతారని ధీమా వ్యక్తం చేశారు.

# జవహర్ నగర్ లో మోనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**దివ్యాంగులకు చంక కర్రలు దుప్పట్లు అందించిన శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి**



**జవహర్ నగర్, డిసెంబర్ 03:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ ఎన్టీఆర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాధ రెడ్డి, శేఖర చారి హాజరై దివ్యాంగులకు చంక కర్రెలు దుప్పట్లు, అందించి వారిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ మనసు కాదు అని, అంగవైకల్యంతో బాధపడకుండా ఆత్మవిశ్వాసంతో బ్రతకాలని సూచించారు. దివ్యాంగులు నేడు అన్ని రంగాలలో సత్తా చాటుతున్నారని వారిని అభినందించారు. దివ్యాంగులకు ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని వారు అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు వచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తీర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, పిఓడబ్ల్యూ విముక్తి కన్వీనర్ పెర్క సునీత, తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకులు మబ్బు బాలు, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు పెద్ద మేతరి రాము, డప్పు శీను, రమేష్,సమ్మయ్య, గణేష్,సోను, మరియు శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ స్వాములు వెంకట్ రెడ్డి, మహేష్ చారి, మాధవరెడ్డి , స్థానిక దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# "అనురాగ్" పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము















**కాప్రా, డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యెల్లారెడ్డి గూడ లోనీ "అనురాగ్ ప్రత్యేక మానసిక దివ్యాంగుల పాఠశాల"లో అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవమును పెద్ద ఎత్తున జరుపుకున్నారు. ఈ సందర్భముగా గత మూడు రోజులనుండి నిర్వహించిన డ్రాయింగ్, మ్యూజికల్ చైర్, రన్నింగ్ రేస్, త్రోయింగ్ బాల్ ఇన్ టు ది బాస్కెట్, స్కిప్పింగ్, టెన్ని కాయిట్ వంటి ఆట పోటీలను నిర్వహించారు.అదే విధంగా నెరేడ్ మెట్ %శ% రోడ్, ఇ.సి.ఐ.యల్. క్రాస్ రోడ్, మరియు ఆర్ డి ఓ ఆఫీస్ ప్రాంగణము నందు ప్లై కార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించి, కర పత్రాలను పంపిణీ చేశారు. దివ్యాంగుల దినము యొక్క ప్రాధాన్యత మరియు వారి శ్రేయస్సు కొరకు చేయూత నిద్దాం అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో ప్రత్యేక పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. డిసెంబర్ 3 న ఉదయం 9.00 గంటలకు అనురాగ్ పరిసర ప్రాంతములో ప్లై కార్డు లు ప్రదర్శిస్తూ ర్యాలీ ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈరోజు కార్యక్రమమును ముఖ్య అతిధి గా రిటైర్డ్ ఐఏఎస్ ఓ.యస్.వి.డి. ప్రసాద్, డా. రామ్, మరియు శ్రీమతి బిందులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను 11.00 గంటలకు ప్రారంభించారు. ముఖ్య అతిధిలుగా గా విచ్చేసిన రిటైర్డ్ ఐఏఎస్ ఓ.యస్.వి.డి. ప్రసాద్, సంగీత విద్వావేత్త శ్రీనివాస్ యాదవ్,మరియు శ్రీ సుజిత్ లకు పిల్లలు పుష్ప గుచ్చములను బహూకరించి స్వాగతించారు. తదుపరి ఈ సందర్భముగా దివ్యాంగులు ఆక్టివిటీస్ లో డ్రాయింగ్ లతో ప్రచురించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. "అనురాగ్" టీచర్ శ్రీమతి రమ గురించి మాట్లాడుతూ "అనురాగ్" అంచెలంచెలుగా ఎదగడానికి డా. రామ్ దంపతులు చేసిన కృషి మరియు చేపట్టిన పలు సేవా కార్యక్రమములను వివరించారు. తదుపరి స్పెషల్ టీచర్ శ్రీమతి ప్రసన్న దివ్యాంగుల దినోత్సవము మరియు ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భముగా ఓ.యస్.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమములో తాను పాల్గొనడము ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.తను ఎన్నో ప్రభుత్వ కార్యక్రమములో పాల్గొన్ననూ, ఈ రోజు ఈ కార్యక్రమములో పాల్గొనడము అనునది ఒక ప్రత్యేక అనుభూతిని అందిస్తున్నదన్నారు. ఇటువంటి పాజిటివ్ వైబ్రేషన్ కలిగిన ప్రదేశములలో మనస్సుకు ఆహ్లాద కరముగా ఉంటుందని అన్నారు. ఈ పిల్లలు కాదు వైకల్యము కలిగిన వారు, మన లాంటి వాళ్ళు నిత్యము అనేక ఒత్తిడిలతో ఒడిదుడుకులతో అశాంతితో ఉంటారని మరి వీరు నిర్మలమైన మనస్సు కలిగి ఉంటారని వారికీ ఎటువంటి ఎక్స్పెక్టషన్స్ లేక నిత్యము ప్రశాంతతో ఉంటారన్నారు. ఈ సంస్థ ను 34 సంవత్సరాల ముందు స్థాపించి, సుమారు వంద మందికి శిక్షణ అందిస్తూ, పిల్లలందరిని కంటికి రెప్పలా చూసుకుంటున్నందుకు డా. రామ్, శ్రీమతి బిందులను అభినందించారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలైన అందించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలియ చేసారు. ఈ సందర్భముగా డా. రామ్, మాట్లాడుతూ ముందుగా అందరికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజములో అన్ని అవయవాలు సరీగా వున్న వారే మనుగడ సాగించడము కష్టమైన రోజులలో.. ఈ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు కల కుటుంబాలకు ఎంతో కష్టతరమని తెలుపుతూ, ఇటువంటి కార్యక్రమముల వలన సమాజములో అన్ని విషయాలలో సమాన అవకాశములకు దోహదపడుతుందని అన్నారు. ఈ రోజున వ్యక్తులు మరియు సంస్థలు వూదా రంగును ప్రదర్శించడము ద్వారా సమాజములో దివ్యాంగులకు అనేక రంగాలలో సమానత్వము కొరకు సంఘీభావము తెలుపుట ఒక నిదర్శనమని అన్నారు.ఈ సందర్భముగా దివ్యాంగులు ప్రదర్శించిన వివిధ వేషధారణ, జయ గోపాల్, వెంకట శివ ప్రదర్శించిన డాన్స్ మరియు టీచర్ శ్రీమతి ప్రసన్న ఆధ్వర్యములో ప్రదర్శించిన దృశ్య రూపకం అందరిని ఆకట్టుకున్నాయి. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రత్యేక బహుమతులను మరియు మిగతా దివ్యాంగుల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమములో వాలంటీర్లు, కేర్ టేకర్స్, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో ప్రముఖ సంగీత విద్వాంసుడు యెర్ర గొల్ల శ్రీనివాస్ యాదవ్ మరియు కనెక్ట్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్ డైరెక్టర్ పాలడుగు సుజిత్ పాల్గొన్నారు. శ్రీమతి బిందు విచ్చేసిన అతిథులకు మరి ముఖ్యముగా ఎంతో దూరమయిన కూడా రిటైర్డ్ ఐఏఎస్ ఓ.యస్.వి.డి. ప్రసాద్ శ్రమతో పాల్గొన్ని పిల్లలకు శుభాశీస్సులు అందించినందులకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ రోజు కార్యక్రమమును విజయవంతము చేసిన పిల్లలకు, టీచర్స్ కు మరియు కేర్ టెకెర్స్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.
చివరగా అందరికి ప్రత్యేక విందును నిర్వాహకులు ఏర్పాటు చేసారు.

# ఆడోళ్ళ జోలికి వెళ్తే బద్దల్ భాషింగాలే!!

● కలలో కూడా తప్పుడు ఆలోచన చేస్తే కటకటాలే ● మఫ్టీ, మారు వేషాల్లో షీ టీం పోలీసులు
● జర బి కేర్ ఫుల్ ఆకతాయిలు






**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆడోళ్ళ జోలికి వెళ్తే బద్దల్ భాషింగాలే ఇక. కలలో కూడా తప్పుడు ఆలోచన చేస్తే కటకటాలే. వివరాలలోకి వెళ్తే.....రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షీ టీమ్ బృందం మఫ్టీ, మారు వేషాల్లో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కాలేజీలు, సినిమా హాల్లు తదితర రద్దీ ఉండే ప్రాంతాలలో తిరుగుతూ ఆకతాయిల, రోడ్ సైడ్ రోమియోల భరతం పడుతున్నారు. కాస్త అనుమానం వచ్చిందంటే చాలు క్షణాల్లో ఆకతాయిలను పట్టుకొని పోలీస్ స్టేషనుకు తరలిస్తున్నారు. కాలేజీ అమ్మాయిలకు, మహిళలకు సైతం ధైర్యాన్ని ఇచ్చే విధంగా నిత్యం షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. అనవసరంగా అమ్మాయిల జోలికి వెళ్లి జీవితాన్ని అబాసు పాలు చేసుకోవడమే కాకుండా బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పదేపదే పోలీసులు హెచ్చరిస్తున్నారు. మరి బి కేర్ ఫుల్ ఆకతాయిలు.

# హైదరాబాద్

## శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిది.

**జవహర్ నగర్ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు సోమాచారి.**





**జవహర్ నగర్, డిసెంబర్ 03:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం దగ్గర.తెలంగాణ మలిదశ ఉద్యమ మొట్టమొదటి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక అధ్యక్షులు సోమాచారీ అధ్యక్షతన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, హాజరై మాట్లాడుతూ శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, తాటికొండ శ్రీరాములు, లింగాల సూరిబాబు,సోమనరసింగారావు,మాజీ కార్పొరేటర్ బింగి లావణ్య , ప్రధాన కార్యదర్శిశనిగరం నరసింహ రజక, కోశాధికారి రేగోటి సురేష్ నేత ఉపాధ్యక్షులు గొడుగు వేణు, పల్లె కృష్ణ గౌడ్,కె, రాజు యాదవ్ ,కార్యదర్శులు, పాక దేవేందర్, వడ్డెర మల్లేష్, అశోక్ యాదవ్, గాలయ చారి, కర్ణ కంటి పుల్లయ్య చారి, కాసోజుఆంజనేయులు చారి, కాసోజు,యాక చారి కాసోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి వజ్రోజు వెంకటాచారి, రా%శి%హ్మం చారి , ముఖ్య సలహాదారులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, తాటికొండ శ్రీరాములు, లింగాల సూరిబాబు, జవహర్ నగర్ విశ్వబ్రాహ్మణ జేఏసీగౌరవ సలహాదారులు శ్రీరామదాసు.వెంకటరమణాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దిగోజు బ్రహ్మాచారి, ముత్తుస్వామి కాలనీ వీరబ్రహ్మేంద్రస్వామి గుడిఅధ్యక్షులు ఆకునూరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమం

**పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని రామాలయం ఆలయంలో బర్మా వెంకటేష్ అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు యాదగిరి, మంత్రి రఘునాథ్, రాకేష్, బర్మా రాజు, నాగరాజు, మహేష్ యాదవ్, పవన్ యాదవ్, సుదర్శన్, శేఖర్ యాదవ్, చరణ్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

**ఎమ్మెల్యే కెపి వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వెంకటేశ్వర నగర్ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వామ్యులై ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి కాలనీ అభివృద్ధికై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నాగదీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహర్ ముదిరాజ్, కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్, సలహాదారులు చంద్ర గౌడ్, సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.రాజేశ్వర్ సింగ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉరుసు నిర్వహణకు అన్ని విధాలుగా సహకరిస్తాం

● దెబ్బతిన్న బ్రిడ్జి పూర్తిగా పటిష్టం చేసేందుకు చర్యలు ● ఉరుసు మహోత్సవ సమయంలో భక్తుల సౌకర్యార్థం కాలినడక ఏర్పాటు
● డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ ● దర్గా బ్రిడ్జిని పరిశీలించిన సీఈ శివరామాంజనేయులు, జంపాల సీతారామయ్య





**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారీ బాబా దర్గా ఉరుసు మహోత్సవం నిర్వహణకు వీటిపిఎస్ నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు చీఫ్ ఇంజనీర్ శివరామాంజనేయులు. దర్గాకు వెళ్లే బ్రిడ్జి కిందన తవ్వకాలు జరపడంతో బ్రిడ్జి పునాదులు బలహీన పడటంతో ఉరుసు నిర్వహణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో బుధవారం నాడు దర్గా మరియు బ్రిడ్జిను పరిశీలించారు సీఈ. తెలుగుదేశం పార్టీ నాయకులు జంపాల సీతారామయ్య తో కలిసి దర్గాను సందర్శించారు. రైల్వే ట్రాక్ నిర్మాణంలో భాగంగా ఇనుప బ్రిడ్జి పునాదులు దెబ్బతిన్నా సంగతి వాస్తవమేనని... వీలైనంత త్వరగా పూర్తి భద్రతతో బ్రిడ్జి ప్రతిష్టం చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఉరుసు సమయంలో భక్తుల సౌకర్యార్థం కాలినడక మార్గం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉరుసు మహోత్సవాలకు సదుపాయాల కల్పనకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు చీఫ్ ఇంజనీర్. అనంతరం జంపాల సీతారామయ్య మాట్లాడుతూ ఉరుసు నిర్వహణకు ఎంపీ కేసినేని శివనాథ్,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ జిల్లా కలెక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారని, త్వరలో పూర్తి ఏర్పాట్లపై కలెక్టర్ చర్యలు తీసుకుంటారని తెలిపారు. అల్తాఫ్ బాబా మాట్లాడుతూ ఉరుసు సమీపిస్తున్న సమయంలో అధికారుల చర్యలు భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని, అధికారుల నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే కలెక్టర్ స్పందించి వెంటనే సమస్యలకు పరిష్కారం చూపాలని, ఉరుసు నిర్వహణకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సీఈ శ్రీధర్, ఎస్ ఈ,ఇతర అధికారులు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, దర్గా ముజావర్లు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా కలిపించాలి

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం, డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)::** గన్నవరం రైతులు దేశానికి వెన్నుము కని, రైతులకు మేమున్నా మనే అనే భరోసా కల్పించా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహే ష్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు బుధ వారం స్థానిక మండల పరిధిలో పోతుకూరు గ్రామ రైతు సేవ కేంద్రం నందు ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగి స్తూరాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షే మమే పరమావధిగా పలు కార్యక్రమాలను అమ లు చేస్తూ రైతాంగానికి అన్ని విధాల అండగా పిలుస్తోందని ఈ యొక్క అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటి గా మార్చుకోవాలన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీ కోసం కార్యక్ర మాన్ని రాష్ట్ర వ్యా ప్తంగా ఏకకాలంలో నిర్వ హించిఈ గ్రామసభలో 2025–26 రబీ,2026 ఖరీఫ్, 2026 –27 రబీ పంటల ప్రణాళికలపై చర్చించడంతో పాటు నీటి నిర్వహణ, పంట బీమా, రుణాలు, మార్కెట్ సదు పాయాలు, సహాయ పథకాలపై రైతు అభి ప్రా యాలు సూచనలు సేకరించి కార్యా చరణ ప్రణాళికలను రచించ నున్నట్లు తెలిపారుదేశానికి రైతులే వెన్ను ముకని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయ న్నారు. రాబోయే రోజుల్లో సేంద్రీయ వ్యవసాయం ఎక్కువ విస్తీర్ణంలో అమలు చేయాలని జిల్లాలో లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. రెగ్యులర్గా ఒకే వంగడాలను విని యోగించకుండా పంటలు మార్పిడి విధానాలను మార్కెట్లో డిమాండ్ ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాల యాలు సూచించిన హైబ్రిడ్ వరి వంగడాలను సాగు చేయా లని సూచించారు ప్రభుత్వం రైతుల సంక్షే మానికి అన్నదాత సుఖీభవ పథకం రైతులకు సంవత్స రానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని డ్రోన్ టెక్నాలజీ నానో యూరియా వాడకాన్ని పెంచుకొని పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక దిగుబడులు పొందాలన్నారు. రైతులే దేశానికి వెన్నుముకగా పరిగణిస్తూ ప్రభుత్వాలు వ్యవసాయ ఇన్పుట్ ఖర్చులు, పంటల బీమా, ఎరువులు–విత్తనాల సబ్సిడీలను అందిస్తున్నా యన్నారు కొబ్బరిలో అంతర్ పంటగా భూసా రాన్ని బట్టి కోకో వంటి సాగును చేపడుతూ అదనపు ఆదాయాన్ని ఆర్జించాలన్నారు. యూరియా సరఫరా నత్రజని వాడకం ఎరువుల స్టాకు వంటి అంశాలపై సచివాలయ సహాయకుల ద్వారా ఆరా తీశారు కోనసీమ పశువుల దాన సరఫరా పశుగ్రాసం సమృద్ధిగా ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. నరేగా అనుసంధానంతో అంతర్ పంటల సాగుకు అవకా శాలు ఉన్నాయని ఆ దిశగా రైతాంగం ముందుకు సాగాలన్నారు. అనంతరం సెగ్మా సి ఫుడ్స్ ఆక్వా రొయ్యల కోల్డ్ స్టోరేజ్ ను సందర్శించి ప్యాకింగ్ మేకింగ్ వంటి అంశాల నిర్వహణ తీరును ఆయన స్వయంగా పరిశీ లించి ఎగుమతులు దిగుమ తులు పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్ సుబ్బలక్ష్మి వ్యవసా యాధికారి బోసు బాబు మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే సేవాభావం ఆలవరించుకోవాలి.

**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 3 :- (వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. నగరంలోని కేబీఎన్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్ ఎన్ విద్యార్థులు గత వారం రోజులుగా అంబాపురం, పి నైనవరం గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక సేవ శిబిరాలు బుధవారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు. కేబీఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు గత వారం రోజులుగా విస్తృతంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు. విద్య వ్యాప్తికి కేబీఎన్ కళాశాల పాలకవర్గం చేస్తున్న సేవలను కొనియాడారు. గత నెల 25వ తారీకున ప్రారంభమైన ఈ క్యాంప్ లో స్వచ్ఛభారత్, యాంటీ డ్రగ్స్, న్యాయ వ్యవస్థ, ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన, పొల్యూషన్, ప్లాస్టిక్ వాడకం నివారణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు 200 మొక్కల పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ వి నారాయణ రావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ. కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎంకటేశ్వర రావు, పి ఎల్ రమేష్, డాక్టర్ కె రామకృష్ణ, ఎన్ ఎస్ ఎస్ అధికారులు ఎన్ సాంబశివరావు, పి గౌతమీ దేవి, శాంతి బాబు, డి. పవన్, జయవర్ధన్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



# రైతు ఆదాయం పెంపుతోనే రాష్ట్రం సుభిక్షం

● ఎన్నికల హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశాం ● గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు మద్దతు ధర కల్పించాం ● పంట కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం
● రైతన్నా మీకోసం కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రైతుల ఆదాయం పెంచడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని గుండుపాలెంలో నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండుపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రైతులతో పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఎన్టీఆర్ రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు అందిస్తున్న పథకాల గురించి, వారి సమస్యల గురించి అధికారులతో మాట్లాడారు. పశువులకు దాణా అందించారు. పశువులకు అందించే డైనోప్రోస్ట్ ఇంజక్షన్ల ప్రాధాన్యతను రైతులకు వివరించారు. పశు సంపద పెంపొందించేందుకు అధికారులు రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. రైతులతో గ్రీవెన్స్ నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను రాతపూర్వకంగా అందించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి రైతుల్ని చైతన్య పరచడం లక్ష్యంగా రైతుల సేవలో కార్యక్రమం నిర్వహించాం. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటుగా, వాణిజ్య పంటల ద్వారా మెరుగైన ఆదాయం సమకూర్చే అవకాశం కలుగుతుందన్నారు. శాస్త్రవేత్తలు సూచించిన ప్రకారం పంటలు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. డిమాండ్ ఆధారిత వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి. వ్యవసాయ శాఖ అధికారుల్ని సమన్వయం చేసుకుని మన ప్రాంతంలో పండే పంటలపై అధ్యయనం చేయాలి. బొప్పాయి, జామకాయ, జీడి మామిడి లాంటి హార్టీకల్చర్ పంటలవైపు నడవాలి. పంటలపై దృష్టి పెట్టడంతో పాటుగా, ఎరువుల వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. అత్యధిక ఎరువుల వినియోగం కారణంగా నేడు పంజాబ్ పడుతున్న అవస్థలను గమనించండి. ఆర్గానిక్ పంటలవైపు రైతులు అడుగేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపైనా రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. తీర ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీ కేంద్రం కూడా లేకపోవడం బాధాకరం. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టుల్ని సద్వినియోగం చేసుకోవాలి. ఎరువుల వినియోగం విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎంత తగ్గిస్తే అంత ఆదాయం, ఆరోగ్యం సాధ్యమవుతాయన్నారు. వ్యవసాయం, వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడంతో పాటుగా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త నినాదం మేరకు.. రైతులు వారి పిల్లల్ని ప్రోత్సహించాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని సూచించారు. సాగు నీటి రంగానికి ప్రాధాన్యమిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నాం.నీటి పారుదల శాఖలో ఉన్న ఇబ్బందులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నాం. గత ఐదేళ్లు నీటి పారుదల రంగాన్ని నాశనం చేశారు. కూటమి రాగానే అన్ని కాలువలను శుభ్రం చేసుకున్నాం. నీటి సంఘాలు అధికారులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి చేసుకోవాలి. ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల్ని రప్పిస్తాను. గతంలో పోలవరం ప్రాజెక్ట ఎత్తు తగ్గించి లక్ష్యాన్ని దెబ్బతీశారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్తున్నాం. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా ఆదాయం పెంపుకు అవకాశాలున్నాయి. ఆ దిశగా కూడా రైతులు అడుగులు వేయాలి. రోడ్ల నిర్మాణానికి కూడా పెద్దపీట వేస్తున్నాం. చిన్నాపురం నుండి కమ్మవారి చెరువు వరకు రోడ్డు పనుల్ని పున:ప్రారంభిస్తాను. చిన్నాపురం నుండి కోన మీదుగా కమ్మవారి చెరువు పనులకు నిధులు కేటాయించారు. కాలేఖాన్ పేట నుండి చిన్నాపురం వరకు ఉన్న రోడ్డును రూ.6 కోట్లతో శంకుస్థాపన చేస్తాం. గుండుపాలెం నుండి చల్లపల్లి మీదుగా రుద్రవరం రోడ్డును పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాను. రోడ్లు వేసే బాధ్యత నేను తీసుకుంటాను. కానీ దమ్ము ట్రాక్టర్లను రోడ్లపై తిప్పకుండా గ్రామస్తులు కట్టుబడి ఉండాలి. 100 శాతం డ్రైనేజీ పనుల్ని కూడా పూర్తి చేస్తాను. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ మంచినీటి కులాయి ఏర్పాటు చేయబోతున్నాను. రాష్ట్ర అభివృద్ధితో పాటుగా సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తోంది. ఎన్నికల్లో పేర్కొన్న మేరకు సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను సూపర్ హిట్ చేశాం. జగన్ రెడ్డి రైతులను బటన్ నొక్కుడు పథకాలతో దగా చేస్తే.. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రెండు విడతల్లో రూ.14 వేల చొప్పున చెల్లించింది. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందిస్తున్నాం. సుమారు 64 లక్షల మందికి ప్రతి నెలా రూ.4000 చొప్పున పెన్షన్ ఇస్తున్నాం. అందుకోసం ప్రతి నెలా రూ.2700 కోట్లు చొప్పున ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లకు పైగా నిధులు అందించాం. తల్లికి వందనం పథకాన్ని ప్రతి ఒక్కరికీ అమలు చేశాం. ఉచితంగా గ్యాస్ అందిస్తున్నాం. ఇప్పటికే పక్కా ఇళ్ల నిర్మాణానికి అడుగులు వేశాం.తుపాన్ల సమయంలోనూ రైతులు నష్టపోకుండా అండగా నిలుస్తున్నాం. ఉచితంగా టార్పాలిన్లు కూడా అందిస్తున్నాం. ప్రభుత్వం అందించే పథకాలను, సంక్షేమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్ , మచిలీపట్నం రూరల్ మండలాధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్(నాని), రైతు అధ్యక్షుడు గోపు సత్యన్నారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు తుమ్మాటి బసవ శంకరరావు, నీటి సంఘాల అధ్యక్షులు వెంకయ్య, లంకె నారాయణ ప్రసాద్, సోమశేఖర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 40 ఎకరాల్లో సొంత ఖర్చు తో ప్రకృతి వ్యవసాయం చేసి రైతులకు ఉచితంగా పంట ఇస్తా

***లాభ దాయకంగా ఉండే పంట వేయాలి***
***యాంత్రీకరణ వ్యవసాయంతో లాభం***



**నూజివీడు/ఆగిరపల్లి/డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు నియోజకవర్గం ఆగిరపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తొలుత ప్రకృతి వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శించి వివరాలు అడిగి తెలుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గత వ్యవసాయానికి నేటి వ్యవసాయానికి చాలా తేడా ఉందని రైతులు లాభసాటి పంటను వేయాలని అన్నారు. ప్రస్తుతం కాలంలో కూలీల కొరత ఎక్కువగా ఉన్నందున యాంత్రిక శక్తి ఉపయోగించుకోవాలని కోరారు. రైతులకు రోటవేటర్, డ్రోన్, ట్రాక్టర్లు, ఇలా పలు వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం రాయితీ పై అందిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే నీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తే నీటి వినియోగం తగ్గి లాభసాటిగా ఉంటుందన్నారు. డిమాండ్ ఉన్న పంటలు వేయాలని ఉదా:వరి తగ్గించి ఫామాయిల్,కోకో, మొక్కజొన్న,ఇలా వాణిజ్య పంటలు సాగుచేస్తే వ్యవసాయం లాభ సాటిగా ఉంటుందన్నారు. అంతర్ పంట కూడా వేస్తే రైతు లాభాలు గడించ వచ్చన్నారు.రైతుల అవగహన సదస్సులో పాల్గొని వ్యవసాయ సాగులో మెలుకవలు తెలుసుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు 1 రూ.కూడా ఇవ్వకుండా వ్యవసాయాన్ని తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం ధాన్యం కొన్న 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బు జమ చేస్తుందన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ ఋణాలు 1 రూ.కూడా ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం డ్రోన్లు,రోటవేటర్లు, ఇలా పలు వ్యవసాయ యంత్రాలు పనిముట్లు 50 శాతం 90 శాతం సబ్సిడీ తో కూటమి ప్రభుత్వం ఋణాలు అందిస్తుందన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనుభవం ఉన్న శాస్త్ర వేత్తలు పరిశోధించిన తరువాత మాత్రమే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని రైతులు అర్థం చేసుకొని ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం, మరియు ఆధునిక వ్యవసాయం అలవాటు చేసుకోవాలని కోరారు. అన్న దాత సుఖీభవ ద్వారా రూ.20 అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మామిడి రైతులకు పేను సమస్య ఎక్కువగా ఉన్నందున 4 నెలల ముందుగానే పరిష్కరించుకోవాలి తెలిపారు. ఖరీఫ్ లో మునుపెన్నడూ లేని విదంగా నియోజకవర్గ పరిధిలోని చెరువుల అన్నీ నీటితో నింపామని దానితో రైతులంతా ఆనందంగా పంటలు విత్తారని తెలిపారు. గత 18 నెలల కాలంలో సుమారు.200 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసానని ఆర్%డ%బి సి, సి, రోడ్లు చెరువుల మరమ్మత్తులు, ప్రభుత్వ భవనాలు నిర్మాణం ఇలా కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. త్వరలో చింతలపూడి కాలువ పనులు పూర్తి చేసి నియోజక వర్గాన్ని శస్య శ్యామలంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి చేస్తుందని మొన్న జరిగిన విశాఖ C I I సదస్సులో సుమారు. రూ.13.50.లక్షల కోట్ల ఒప్పందం జరిగిందని వాటిలో సుమారు.రూ.50 కోట్లు ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలకే ప్రభుత్వం నిధులు కేటాయించిదని తద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ ఉపాది అవకాసాల లభిస్తాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బహుళ జాతి సంస్థలు రూ.9లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాయని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్రం అభివృద్ధి పధంలో నడుస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు నీరందించాలాని.ప్రతీ గింజ ప్రభుత్వం కొనాలని అధికారులకు ఆదేశించిన మంత్రి. భూగర్భ జలాలు పెరిగే విదంగా ఇంకుడు గుంటలు, చెరువులు నింపాలని రైతులకు అధికారులు చూసించారు.అటు రైతులు ఇటు అధికారులు సమన్వయంతో అవగహన తో వ్యవసాయం చేస్తే లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, బి, వినూత్న, అగ్రికల్టర్, జే, డి, Sk, అబీబ్ భాష, తహశీల్దార్ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వేణు, రఘు, వేంకటేశ్వరరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బందరు ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా



**మచిలీపట్నం డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా మచిలీపట్నంలో గల వైజేఆర్డీఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాల లో ఈనెల 5న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు కళాశాలలోని ప్రిన్సిపాల్ ఛాంబర్ లో రవికుమార్ ఈ జాబ్ మేళా వివరాలను వెల్లడించారు. 2024 – 25 సంవత్సరంలో ఉత్తీర్ణులైన డిగ్రీ విద్యార్థులతో పాటు అంతకుముందు ఉత్తీర్ణులైన డిగ్రీ హోల్డర్స్ అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు .ఉదయం 8 గంటల నుంచి అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ , మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావుతోపాటు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వై జే ఆర్ డి ఎం ఎస్ ప్రెసిడెంట్ పి వి రావు తదితరులు హాజరవుతారని ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి నాగజ్యోతి, హెచ్ ఓ డి , ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జే ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

## మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కు రాష్ట్రస్థాయి కౌన్సిల్ లో సభ్యత్వం




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం కల్పించడంతో యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. డిపో పబ్లిసిటీ సెక్రటరీ ఎం సి హెచ్ మోహన్, జాయింట్ సెక్రటరీ శేషగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీలో అతి పెద్ద అసోసియేషన్ గా ఉండి జీవో 96 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందడమే కాకుండా ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కు ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వనికి ఇబ్రహీంపట్నం డిపో కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు అండగా నిలుస్తూ వారి సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ అధ్యక్షులు శంకర్, జిల్లా జాయింట్ సెక్రటరీ కుమారి,డిపో మహిళా ప్రతినిధి శ్రీదేవి,చారి డిపో కమిటీ సభ్యులు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులను గౌరవించడం మనందరి బాధ్యత ఎంపీపీ రామిశెట్టి.

**50,000 విలువైన పరికరాలు ఎంపీపీ రామిశెట్టి ఉచితంగా అందజేత.**



**ముదినేపల్లి డిసెంబర్ 3 (వార్తా ప్రభ)** ముదినేపల్లి,అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముదినేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ భవిత భవనం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, “దివ్యాంగులను గౌరవంగా చూసుకోవడం మనందరి బాధ్యత” అని పేర్కొన్నారు.దివ్యాంగులకు అవసరమైన పరికరాలు అందుబాటులో లేకపోవడంతో, తన సొంత ఖర్చుతో రూ.50,000 విలువైన అనేక సహాయక పరికరాలను ఉచితంగా అందజేశారు. అలాగే విద్యార్థుల కోసం దృశ్య వాటర్ కూలర్‌ను బహుకరించారు.తాను పదవిలో ఉన్నా, లేకపోయినా దివ్యాంగులను ఎప్పుడూ ప్రోత్సహిస్తానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని భవిత భవనం ఉపాధ్యాయులను కోరారు. ప్రతి సంవత్సరం దివ్యాంగుల దినోత్సవాన్ని దివ్యాంగుల పండుగలా జరుపుకుంటామని తెలిపారు.అంగవైకల్యం లక్ష్య సాధనకు అడ్డుకాదని, ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ప్రతి సోమవారం వైద్య పరీక్షలు, ఫిజియోథెరపీ సేవలను అందిస్తున్నామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు.తర్వాత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దివ్యాంగుల కోసం అందరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే. నరేష్, ముదినేపల్లి జడ్పీహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ వై విజయ్ కుమార్, ఫిజియోథెరపీ ఉపాధ్యాయురాలు సునీత, భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు నీలిమ, మోహన ఫణి కుమారి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# యువత 10 మందికి ఉపాధి కల్పిస్తూ వ్యాపార రంగంలోకి రావడం అభినందనీయం

**కంచి కేఫ్ వినియోగదారుల అభినందనలు పొందుతూ, అభివృద్ధి పథంలో నడవాలి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, కార్పొరేటర్ రాగం నాగేందర్ లతో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల అభిలాష**




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 3 (వార్తాప్రభ)** :శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన కంచి కేఫ్ ను పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్ తో కలిసి ముఖ్య అతిథుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్వితీయ రుచులకు చిరునామాగా కంచి కేఫ్ నిలవాలన్నారు.రుచికరమైన టిఫిన్స్ అందిస్తూ చుట్టుపక్కల వినియోగదారుల మన్ననలను పొంది దినదినాభివృద్ధి చెందాలన్నారు.సొంతంగా వ్యాపారం చేయడం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించడం మంచి పరిణామం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో,యువత స్వయం ఉపాధి పొందే మార్గం వైపు రావడం జరుగుతుందన్నారు.తదనంతరం కంచి కేఫ్ యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్,జలేందర్ రెడ్డి, దొర బాబు,శ్రీరాములు,శేఖర్ ప్రభాకర్,తిరుపతి,రంగస్వామి,విష్ణువర్ధన్ రెడ్డి,గిరి,రాజు,శ్రీను,నర్సింగ్ రావు,గోవింద్,నాగేష్,బాబు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్. అధికారం లోకి రావటం ఖాయం.

**ఆర్ ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 3 (వార్తాప్రభ)**:తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలనీ శేరిలింగంపల్లి యువ నేత,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తెలిపారు.తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన కీలక ఘట్టాల్లో కాసోజు శ్రీకాంతాచారి ఆత్మార్పణం ఒకటి అని కొనియాడారు. తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లిలోని ఆయన కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు.తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయదానికి.. తన శరీరాన్ని ఒక సమిధలా చేసి ఆత్మార్పణం చేసిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంకు ఊపిరి పోసి తన ఊపిరిని తీసుకున్న గొప్ప వ్యక్తి శ్రీకాంతా చారి అని చెప్పారు.తెలంగాణలో నాడు సీఎంగా కెసిఆర్ అమరవీరుల త్యాగాన్ని గుర్తించి సెక్రటేరియేట్ ఎదురుగా అమరుల స్మృతి కేంద్రాన్ని నిర్మించారని గుర్తు చేసారు.తెలంగాణ కోసం నిరంతరం కష్టపడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని రవీందర్ యాదవ్ తెలిపారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో పాటు బి ఆర్ ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గంగారాం సంగారెడ్డి,ముద్దంగుల మల్లేష్,యువజన నాయకులు గణేష్ రెడ్డి,సామజికవేత్తలు నరాల మహేష్ రెడ్డి,వేంకటేశ్వర్ రావు,మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి భరోసా శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 3 (వార్తాప్రభ)**: మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీ కి చెందిన భాగ్యమ్మ దమని కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సీఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పిఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయినేనీ చంద్రకాంత్ రావు,చంద్రమోహన్ సాగర్,ఆనంద్,శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల ఉత్సవములు..



**గన్నవరం, డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం మండల పరిధిలోని కేసరపల్లి శివారు వెంకట నరసింహ పురం కాలనీ లో మహనయీము ప్రార్ధనా మందిరం వారు నిర్వహించు అంతర్జాతీయ దివ్యాంగుల ఉత్సవం సెమీ క్రిస్మస్ ఆరాధన డిసెంబర్ 3, 4, 5 బుధ గురు, శుక్రవారములు ప్రతిరోజూ ఆరు గంటలకు జరుపబడునని పాస్టర్ ఎన్ జోసఫ్ రాజు సంఘ పెద్దలు సంఘస్తులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల ఉత్సవముల సందర్భంగా ఈ సెమీ క్రిస్మస్ ఆరాధన ప్రార్ధనా కార్యక్రమాలు జరపబడుతున్నయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ బి స్వర్జన్ రాజు, పాస్టర్ వినయ్ కుమార్, రివర్ ఎం జోసెఫ్, పి దేవిడ్ రాజు, డి జాషువా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సంఘస్తులు గ్రామస్తులు అందరూ పాల్గొని ఈ మూడు రోజుల సెమీ క్రిస్మస్ ఆరాధనలు జయప్రదం చేయాలి అన్నారు.

# అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు

**అదనపు అంతస్థుల నిర్మాణాలను టిడిఆర్ బాండ్లతో చేసుకోవచ్చు :: మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి : డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో భవన నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. బుధవారం తిరుపతి నగరములో తిరుమల బైపాస్ రోడ్డు నందు మరియు ఎన్. జి. వో. కాలనీ నందు నిర్మిస్తున్న అనధికార అదనపు అంతస్థు నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పరిశీలించామని డిసిపి ఖాన్ తెలిపారు. అక్కడ జరుగుతున్న అదనపు నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేక పోవడంతో నిర్మాణాలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు మూర్తి, మధు, టిపిఓ వంశీ, టిపిబిఓ శరన్ రాజ్, సంతోష్, హరీష్ మరియు ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆగష్టు 31 వ తేదీ తరువాత జరుగుతున్న అన్ని భవన నిర్మాణాలపై శాటిలైట్ నిఘా ఉందని తెలిపారు. ఈ మేరకు ఎవరైనా నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు, అదనపు అంతస్థుల నిర్మాణాలు చేస్తే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఎవరైనా అదనపు అంతస్థుల నిర్మాణం చేయాలనుకుంటే నిబంధనల మేరకు టిడిఆర్ బాండ్లను వినియోగించి చేసుకోవచ్చని తెలిపారు. ఆగష్టు 31వ తేదీ లోపు ఏవైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగి ఉంటే బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్) ద్వారా క్రమబద్దీకరణ చేసుకోవాలని తెలిపారు. ఈ విషయాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని తెలిపారు.

# స్కూల్లో వృక్షాల మరణకాండ

**కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇష్టారాజ్యంగా చెట్ల నరికివేత విధుల నిర్వహణలో ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం**




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి)**: పిల్లలకు చెట్లు నరక వద్దు పచ్చదనం పెంచాలి అని బుద్ధులు చెప్పాల్సిన గురువులు మందబుద్ధులుగా మారి చెట్లను దారుణంగా నరికేశారు. కొండపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో వృక్షాలు నరికి మారణ హోమం సృష్టించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో చెట్లను ఇష్టరాజ్యాంగా నరికేశారు. ఫారెస్ట్ అనుమతులు గానీ, ఇతర అధికారులకు కనీస సమాచారం లేకుండా నరికారు. కొండపల్లి బాలుర హై స్కూల్ ఎంతో చరిత్రగలిగి ఎందరో మహానుభావులు సమాజానికి అందించింది. అలాంటి పాఠశాలలో చెట్లను నరికి విద్యార్థులకు ఏం నేర్పిస్తారు ఉపాధ్యాయులు అని ప్రశ్నిస్తున్నారు ప్రజలు. అసలే పాఠశాల మొత్తం రేకుల షెడ్లలో నిర్వణ జరుగుతుంది. వేసవి కాలంలో చెట్ల నీడనే విద్యార్థులు సేద తీరుతున్నారు. ఇప్పుడు చెట్లను సైతం నరికి వేయడంతో విద్యార్థులు మండుటెండలో మాడాల్సిందేనా అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షకులు స్కూల్ ఉపాధ్యాయులపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కాలుష్యం ఎక్కువ గా ఉన్న కొండపల్లిలో చెట్లు నాటాల్సింది పోయి నరికేయడం దారుణమని మండిపడుతున్నారు. ఒక చెట్టు పెరగడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది.కాని అదే నరకడానికి నిమిషాలు సరిపోతాయి. ఎంతో ఆహ్లాదంగా పచ్చదనాన్ని వెదజల్లుతున్న చెట్లను నరికి కాలుష్యాన్ని పెంచుతూ పర్యావరణానికి నష్టం కలిగించడం ఎంతవరకు సబబో ఉపాధ్యాయులు ప్రశ్నించుకోవాలి.

**జాడ లేని అటవీ శాఖ అధికారులు** కొండపల్లి నడిబొడ్డున ఇంత దారుణం జరుగుతుంటే ఫారెస్ట్ అధికారుల జాడ లేదు. అడవిని రక్షించాల్సిన అధికారులు భక్షిస్తున్నారా అన్నట్టుంది వ్యవహార శైలి. ఇంత మరణ హోమం జరుగుతున్న అటవీ శాఖ అధికారులకు తెలియదా..? తెలిసి తెలియనట్టు నటిస్తున్నారా అనేది ప్రశ్న. ఇప్పటికైనా అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి చెట్ల మరణ హోమం సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ కోరుతున్నారు

# ఉద్యోగుల సమస్యలకై ప్రశించే గొంతుకకు ప్రతి రూపం ఏపి ఎన్జిజిఓ సంఘం..

**డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారం లో వెనకడుగు వేయం... ఎన్జిజివో జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి.**



**విజయవాడ, డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**75 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపి ఎన్జిజీఓ సంఘం ప్రభుత్వంతో జరిపిన చర్చల ఫలితంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అడుగులు ముందుకు పడుతున్నాయని, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేయబోమని ఎన్జిజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి అన్నారు.గాంధీనగర్ లోని ఎన్జిజీవో



హోరీమ్ లో మంగవారం జరిగిన నగర శాఖ సర్వసభ్య సమావేశానికి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు లభించే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ఉద్యోగుల ఐక్యమత్యమే సంఘానికి బలం అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రశించే గొంతుక ఏపి ఎన్జిజీవో అసోసియేషన్ రాష్ట్ర సంఘానిదే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు దాదాపు 31 వేల కోట్ల బకాయిలను చెల్లించాల్సి తరుణంలో రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం పై తీసుకువచ్చిన ఒత్తిడి కారణంగా ఉద్యోగులకు సంబంధించి కొంత మేరకు చెల్లింపులు జరిగాయన్నారు. పి ఆర్ సి కమిషనర్ నియమాకం విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం అభినందనీయమన్నారు. ఉద్యోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో తలెత్తుతున్న ఇబ్బందులను 60 రోజులలో చక్క దిద్దుతానని స్వయంగా చర్చల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ఉద్యోగులకు నమ్మకం కుదిరిందన్నారు. ప్రతి ఉద్యోగికి చట్టపరంగా లభించాల్సిన హక్కుల కోసం ఉద్యోగుల గొంతుకగా ఏపీ ఎన్జిజీవో పనిచేస్తుందని సత్యనారాయణ రెడ్డి తెలిపారు.జిల్లా కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 11వేల మంది ఉద్యోగులను ఓపీఎస్ పరిధిలోకి తీసుకొస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, నిర్ణీత వ్యవధిలో ఈ హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను వర్తింపచేసేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు అమలు చేసి ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అపరిష్కృత సమస్యలకు పరిష్కారం సాధించే దిశగా ఏపీఎన్జీజీవో కార్యాచరణ ఉంటుందన్నారు.నగర అధ్యక్షుడు సి వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర సంఘం చేపట్టే ప్రతి కార్యచరణకు విజయవాడ నగరం నుండే నాంది పలుకుతుందన్నారు. ఉద్యమాల విజయవంతంలో నగర ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. గతంలో 1200 మంది సభ్యులు గల నగర శాఖ నేడు 2 వేలకుపైగా సభ్యత్వం నమోదు చేసుకోవడం ప్రస్తుత రాష్ట్ర నాయకత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. త్వరలో నగరశాఖ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సమిష్టి కృషితో జిల్లా, రాష్ట్ర సంఘం అప్పగించిన బాధ్యతలను విజయవంతం చేద్దామని తెలిపారు. అనతరం కో ఆపరేటివ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికైన నగర శాఖ సహాధ్యక్షులు పి రాజశేఖర్ ను ఘనం గా సన్మానించారు.సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కోశాధికారి బి. సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం. రాజుబాబు, డి. విశ్వనాథ్ వి. నాగార్జున కె. శివలీల, నగర కార్యవర్గ సభ్యులు పి. రాజశేఖర్, డిఎస్ఎన్ శ్రీనివాస్, సిహెచ్ మధుసూదనరావు, కాసిం సాహెబ్, గణేష్ విద్యాసాగర్, బి. విజయశ్రీ, శివశంకర్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ వితరణ.



**నూజివీడు, డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నవరంలో సీనియర్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు యం.యస్. నాగరాజు25 మంది పదవతరగతి విద్యార్థినీ,విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తన స్వంత ఖర్చులతో ఉచితంగా అంద చేయడం జరిగినది అని పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయ కుమారి తెలిపారు.అంతకు ముందు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ స్టడీ మెటీరియల్ ఉచితంగా అంద చేయడమే కాకుండా, క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రస్ ను మరియు నవంబర్ 14 బాలల దినోత్సవము సందర్భముగా స్వీట్సు ను కూడా ఉచితంగా అంద చేసారు. పేద విద్యార్థులకు ఫీజులు కట్టడం కూడా చేయటం చేస్తున్నారని తెలిపారు. నూజివీడు మండల యూనిట్ యు. టి.ఫ్. సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని సన్మానించారని భోగి ప్రసాద్ తెలిపారు.

# కైకలూరులో ఘనంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**కైకలూరు డిసెంబర్ 3 (వార్త ప్రభ)** కైకలూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నియోజకవర్గం అంతటా ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి, కైకలూరు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు, పూలదండలు, మొక్కలు, పుస్తకాలతో శుభాకాంక్షల వరద కొనసాగింది. అభివృద్ధి శిల్పి, ప్రజా నాయకుడిగా నిలిచిన కామినేని శ్రీనివాస్ సేవలను ప్రజలు మరోసారి స్మరించుకున్నారు. రహదారులు, ఆరోగ్య సేవలు, విద్యా రంగ అభివృద్ధిలో ఆయన చేసిన కృషిని నాయకులు ప్రశంసించారు. నియోజకవర్గం ప్రగతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని కామినేని చెప్పారు.

# మహా అన్నదానం సందర్భంగా భిక్షాటన చేస్తున్న అయ్యప్ప స్వాములు




**కనిగిరి డిసెంబర్ 3 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరగనున్న మహా అన్నదాన కార్యక్రమానికి దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి, దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజ, కావిటి వెంకటసుబ్బయ్య లు అయ్యప్ప స్వాములతో కలిసి బుధవారం భిక్షాటనకు బయలుదేరారు. ఈ సందర్భంగా గుత్తి వెంకటరాజ కావిటి వెంకటసుబ్బయ్య లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి దేవస్థానంలో భక్తజనానికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించడానికి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారని తెలిపారు. రాచూరి సురేష్, గుర్రం వెంకటేశ్వర్లు స్వామి, కంబాల రోశయ్య స్వామి, వరికూటి హనుమంతు స్వామి, అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో భిక్షాటనలో పాల్గొన్నారు.

# హనుమద్ వ్రతం ను నిర్వహించిన 100 మంది దంపతులు.



**మచిలీపట్నం డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శ్రీ సువర్చల ఆంజనేయవారి దేవస్థానం లో పౌర్ణమి ముందు వచ్చే మార్గశిర సిద్ధ త్రయోదశి హనుమద్ వ్రతం ను బుధవారం భక్తులు నిర్వహించారు. పురాణాల ప్రకారం లంకలో సీతమ్మవారు మార్గశిర సిద్ధ త్రయోదశి నాడు హనుమద్ వ్రతం చేయడంతో విజయం వరించిందని తెలుపుతున్నాయి. అలానే ఈ వ్రతం ఆచరించడం వల్ల భార్యాభర్తలకు అన్ని విషయాల్లో మంచి జరుగుతుందని మార్గశిర సిద్ధ త్రయోదశి నాడు ఈ వ్రతాన్ని ఆచరించడం సాంప్రదాయం. ఈ వ్రతంలో శ్రీ సువర్చల ఆంజనేయవారి దేవస్థానం లో 100 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఈవో తికిశెట్టి మోహన్ రావు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపులో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సువర్చల ఆంజనేయవారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఆలపాటి రమేష్, శివ నాగేశ్వరరావు, ఉమాదేవి,సురేష్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రముఖ క్రికెటర్ రావూరి యశ్వంత్ కు సత్కారం



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి)**:అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్ లో పాఠశాల పూర్వ విద్యార్థి క్రికెటర్ రావూరి యశ్వంత్ ను అనంగా సన్మానించారు. బదిరిదుల క్రికెట్ టీం లో భారత దేశం తరపున అనేక మ్యాచుల్లో పాల్గొనడమే కాకుండా మన దేశాన్ని గెలిపించడంలో ముఖ్యపాత్ర పోషించాడు యశ్వంత్. యశ్వంత్ చిన్నతనము నుండి చదువుతోపాటు పట్టుదలగా ఈ విధంగా ఆటపై ఏ విధమైన తర్ఫీదు లేకుండా ఈ స్థాయికి ఎదిగాడో విద్యార్థులకు వివరించారు. యశ్వంత్ తన అంగవైకల్యానికి ఎప్పుడూ కృంగిపోకుండా ఆత్మస్థైర్యముతో పట్టుదలతో ముందుకు వెళ్లడం వలన ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాడని వివరించారు. యశ్వంత్ కూడా విద్యార్థులను ఉద్దేశించి తన సంజ్ఞలతోనే పిల్లలకు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మెతుకుమిల్లి శ్రీనివాసరావు, ఇన్చార్జులు గాయత్రి , ఉమా, మల్లేశ్వరి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి హుండీల ఆదాయం 81 లక్ష, 30 వేల,52 రూపాయలు



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 3(వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో భక్తులు చమర్పించే కానుకలు 100 రోజుల హుండీల లెక్కింపు బుధవారం విజయవాడ దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారి అయిన నటరాజ షర్ముగం పర్యావరణ లో నిర్వహించడం జరిగింది.సదరు హుండీల లెక్కింపు లో ఆలయ ఈ ఓ కిశోర్ కుమార్,పాలక మండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరరావు మరియు సభ్యులు, పెనుగంచిప్రోలు యూ నియన్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. హుండీల ఆదాయం 81 లక్ష 30 వేల 52రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు డిప్యూటీ కమిషనర్. కిశోర్ కుమార్, చైర్మన్ జంగాల శ్రీనివాసరరావు లు విలేకర్లకు బుధవారం తెలిపారు. అలాగే విదేశీ నగదు. యూఎస్ ఏ. 21 దాలర్లు,కెనడా. 5 డా లర్లు,బంగారం 57 గ్రాములు,మిశ్రమ వెండి 3 కేజీల, 200 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, హొంగార్డ్స్, సేవా సమితి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## 8న శ్రీ లక్ష్మీ గణపతి హోమం



**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** సంకష్ట హర చతుర్థి సందర్భముగా స్థానిక మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఈనెల 8వ తేదీ (సోమవారం) ఉదయం 10-00లకు శ్రీ లక్ష్మీ గణపతి హోమం పూజ జరుగునని ఈ.ఓ వై శ్రీనివాసరావు (వాసు), చైర్మన్ సాయన రాజేష్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క హోమం పూజ చేయించు కొను భక్తులు రూ॥ 516/-లు దేవస్థానం కౌంటర్ నందు ఒక రోజు ముందుగా చెల్లించి మీ యొక్క గోత్ర నామములు నమోదు చేయించు కోవలసినదిగా సదరు ప్రకటనలో పేర్కొన్నారు.

## గుడివాడలో ఇకపై ఆటో మ్యూటేషన్ సేవలు



**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము పట్టణ ప్రజల సౌలభ్యము కొరకు గుడివాడ పురపాలక సంఘ పరిధిలో ఆటో మ్యూటేషన్ (రిజిస్ట్రేషన్ సమయములోనే ఇంటి పన్ను పేరు మార్పు) ప్రవేశపెట్టడం జరిగిందని పురపాలక సంఘం కమీషనరు మనోహార్ తెలిపారు. బుధవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ భాగంగా ఇళ్ళు మరియు ఖాళీస్థలములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు జరుగునపుడు రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటుగా ఇంటి పన్ను పేరు మార్పునకు సంబంధించిన మ్యూటేషన్ ఫీజు కూడ చెల్లించి, రిజిస్ట్రేషన్ మరియు పురపాలక సంఘ రికార్డులలో ఇంటి పన్ను పేరు మార్పు ఒకే సారి పొందగలరని కమీషనరు కోరారు. కావున గుడివాడ పట్టణ ప్రజలు రిజిస్ట్రేషన్ సమయములో మీ యొక్క ఆస్థి పన్ను అసెస్మెంట్ నెంబరును విధిగా రిజిష్టార్ ఆఫీసులో తెలియజేయాలన్నారు. ఒకవేళ అలా అందచేయని సందర్భంలో సదర రిజిస్ట్రేషన్ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు అవుతుందన్నారు. కాబట్టి ప్రజలందరూ తప్పనిసరిగా ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని ఒకేసారి రిజిస్ట్రేషన్ మరియు మున్సిపల్ రికార్డులలో పేరు మార్చుకునే సౌకర్యం పొందవలసిందిగా కమీషనరు కోరారు.

## 7న హిందూ ఆత్మీయ సమ్మేళనం



**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ శతాబ్దోత్సవం పురస్కరించుకుని గుడివాడ -బంటుమిల్లి రోడ్‌లోని శ్రీ కాళహస్తి కాలనీ ప్రక్కన ఉన్న శ్రీ శక్తి దుర్గా ఆలయ ప్రాంగణం నందు ఈనెల 7వ తేది (ఆదివారం) ఉదయం 10 గం॥లకు హిందూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకులు శీలం శంకర రావు తెలిపారు. స్థానిక కాకర్ల వీధిలో బుధవారం ఉదయం శంకరరావు ఆహ్వాన కరపత్రాలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నూరేళ్ళను పూర్తి చేసుకున్న నేపథ్యంలో నిర్వహించనున్న ఈ హిందూ ఆత్మీయ సమ్మేళనానికి విశిష్ట అతిధిగా శ్రీ శివ కేశవ పీఠం సంస్థాపక అధ్యక్షులు మాత శివానంద సరస్వతి పాల్గొనున్నారనీ అన్నారు. ముఖ్య అతిధులుగా ఆర్ఎస్ఎస్ విజయవాడ విభాగ్ ప్రచారక్ నవీన్ కుమార్, కృష్ణాజిల్లా సహసంఘ్ చాలక్ యలమంచిలి సాయోశ్వరరావు, రిటైర్డు ప్రొఫెసర్ దావులూరి సురేంద్రబాబు, ఎండోమెంట్ టెక్నికల్ ఆఫీసర్ భవిరి రవి కుమార్, ఆంధ్ర సహప్రచార ప్రముఖ్ ఉపద్రష్ట లక్ష్మణ సూరి, ప్రముఖ హోమియో వైద్యులు డా॥ శ్రీకృష్ణ యాదవ్, విద్యా భారతి ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ కొసనం జగదీష్ మరియు ఆత్మీయ అతిధులు తదితరులు పాల్గొంటారనీ పేర్కొన్నారు.

## చల్లా రాజు మరణం బాధాకరం : ఏం.ఎల్.ఏ.యార్లగడ్డ



**గన్నవరం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** టిడిపి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న రాజు ఆకస్మిక మరణం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు విచారం వ్యక్తం చేశారు. గన్నవరం మండలం చిన్నావుటపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చల్లా రాజు (45) మంగళవారం రాత్రి చిన్నావుటపల్లి పిన్నమనేని వైద్యశాల వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రగాయాల పాలై దుర్మరణం చెందారు. రాజు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ బుధవారం ఉదయం చిన్నఆవుటపల్లి చేరుకొని రాజు మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజు గౌరవార్థం భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి నాయకులు మేడేపల్లి రమ బోడపాటి రవి, అన్నే హరికృష్ణ, బండి భాస్కర్, సూరిబోయిన రాంబాబు, సర్నాల బాలాజీ, కాటూరి విజయభాస్కర్, గండేపూడి నితీష్ మాతంగి వెంకటేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్,యనమదల సతీష్, తదితరులు రాజు మృతదేహానికి నివాళులర్పించారు.

## అభివృద్ధితో పాటు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో గుడివాడలో మార్పు కనిపించేలా అభివృద్ధి పనులతో పాటుగా.. పట్టణ సుందరీకరణ పనులు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణములో జరుగుతున్న పట్టణ సుందరీకరణ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. నిర్ణీత సమయానికల్లా అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుడివాడ పట్టణ సుందరీకరణలో భాగంగా అనేక ప్రాంతాల్లో బ్యూటీఫికేషన్ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. పట్టణంలోని నెహ్రూ చౌక్, రాజ బాపయ్య చౌక్ తో పాటుగా ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అశుభ్ర వాతావరణంతో ఉండే ఎజికె పాఠశాల వద్ద ఐ లవ్ గుడివాడ నేమ్ బోర్డు మరియు గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిథిలావస్థకు చేరుకున్న పోస్ట్ ఆఫీస్ రోడ్డు లోని ప్రధాన డ్రైన్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ డ్రైన్ మరమ్మతులతో భారీ వర్షాలు కురిసిన అవుట్ ఫ్లోకు ఇబ్బంది ఉండదన్నారు. పట్టణ సుందరీకరణకు జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరు తమ సహకారం అందిస్తూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, ఎం.ఈ ప్రసాద్, పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

-మానవతా గుడివాడ శాఖ వారిచే విజేతలకు బహుమతులు పంపిణి..






**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ వారు ఏజీకే స్కూల్ నందు.. ప్రభుత్వం వారు నిర్వహించే కార్యక్రమంలో భాగముగా ఎంఈఓ బాలాజీ వారి చేతుల మీదుగా అలాగే రజిని ఎంఈఓ చేతుల మీదుగా వారితోపాటు ఆటలలో గెలుపొందిన వారికి ప్రైజులు సంస్థ తరపున అందజేశారు. అలాగే దివ్యాంగులందరకు పండ్లు బిస్కెట్లు కూడా పంచడం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సీతారామస్వామి ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ జయలక్ష్మి, ఎంఈఓ లు స్కూల్ హెచ్ఎం తదితరులు ప్రసంగించడం జరిగినది. దివ్యాంగుల తల్లిదండ్రులకు కూడా ధైర్యం చెప్పడం జరిగినది ప్రభుత్వ వారు సహాయ సహకారాలు అందిస్తారని అధికారులు చెప్పడం జరిగినది. దివ్యాంగులు కొంతమంది 10వ తరగతి పరీక్ష కూడా వ్రాయడానికి ఈ సంవత్సరము సిద్ధమవుతున్నారు. ఈ సమావేశానికి సెక్రటరీ పద్మజ కోశాధికారి బచ్చు రాధాకృష్ణ జాయింట్ సెక్రెటరీ చలివాది వెంకట మోహన్ రావు కార్యవర్గ సభ్యులు వీర లక్ష్మయ్య నళిని, శైలజ చౌదరి మెరుగు మాల బ్రహ్మయ్య, దాసరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**టీచర్ గీతాలక్ష్మిని సత్కరించిన ఎమ్మీఓ బాలాజీ.. :** బుధవారం గుడివాడ మం॥లోని మునిసిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమంగా బోధిస్తూ గుర్తింపు తెచ్చుకున్న అంగవైకల్యం అవరోధం కాదని నిరూపించిన సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేయుచున్న గీతామహాలక్ష్మిని వరల్డ్ డిసబిలిటీ డే సందర్భంగా సత్కరించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డానీయల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల బలోపేతం కోసం “రైతన్న మీకోసం”

- అధికారులతో మాట్లాడి రైతాంగ సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యే రాము..




**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రైతాంగానికి కూటమి ప్రభుత్వం అన్నివేళలా భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం మోటూరు పరిసర గ్రామాల్లో ‘రైతన్నా... మీకోసం’ కార్యక్రమాన్ని కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం నిర్వహించారు. మోటూరు గ్రామ రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచ సూత్రాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు “రైతన్న సేవలో - మన మంచి ప్రభుత్వం” ప్రచార పత్రికలను పంపిణీ చేశారు. పర్యటనలో రైతులు చెప్పిన సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లపై ఆందోళన చెందనవసరం లేదని, ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ స్థానికంగా రైతాంగం ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన రావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి.. గ్రామ నాయకులు చీకటి శేషగిరిరావు, గొర్రె పాండురంగారావు, మానేపల్లి సురేష్, గుర్రాల చిట్టిబాబు, కఠారి ప్రసాద్, ఎంఆర్ఓ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏ.డీ.ఏ కవిత, గుడివాడ మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ అనంతలక్ష్మి, రైతు సంఘం నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాగు సిరులకు పంచసూత్రాలు

- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం
- పంట మార్పిడి, ఉద్యాన పంటలపై దృష్టి పెట్టడం
- సాంకేతికతనూ వ్యవసాయ పనులకు జోడించడం
- అన్నదాతలతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**నందిగామ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే పంచ సూత్రాల లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ తెలిపారు.రైతులు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సాధికారత సాధించాలని లక్ష్మీశ అన్నారు. బుధవారం మండలం పరిధిలోని ఐతవరం గ్రామంలోని రైతుసేవా కేంద్రంలో జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల రైతుసేవా కేంద్రంలో పాల్గొని గౌరవ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం రైతులను ఉద్దేశించి కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని వివరించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం నుంచి 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగం, లాభాలు ఎక్కువగా వచ్చే ఉద్యాన పంటలను సాగు చేయడంతో పాటు వ్యవసాయ డ్రోన్లు, యంత్ర పరికరాలను ఉపయోగిస్తూ అగ్రీ టెక్‌కు చేరువకావాలన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువులు, జీవాల పెంపకం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఐకే శ్రీనివాసరావు, మండల రెవెన్యూ అధికారి నూతక్కి కిషోర్, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే ఎన్.డి.ఎ. ప్రభుత్వ ఆశయం

-రంగన్నగూడెంలో జరిగిన “రైతన్నా.. మీకోసం” వర్క్ షాపు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూలస్థంభమైన వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ, దిశ నిర్దేశంతో, గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో ఈరోజు ఉదయం రంగన్నగూడెం కమ్యూనిటీ హాలులో రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో గ్రామములోని ప్రజాప్రతినిధులు, రైతులతో వ్యవసాయాధికారులు “రైతన్న- మీకోసం” వర్క్ షాపును నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం యొక్క కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రానున్న నాలుగు సంవత్సరాల్లో రైతును రాజుగా చేసేందుకు, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు తదితర పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని “అన్నదాత సుఖీభవ” పథకం క్రింద రాష్ట్రంలోని 46 లక్షల మంది రైతులకు రెండు విడతలుగా 3,135 కోట్లు, గన్నవరం నియోజకవర్గంలో 24వేల మంది రైతులకు 16.05 కోట్లు, బాపులపాడు మండలంలో 9,229 మంది రైతులకు 5.82 కోట్లు, రంగన్నగూడెంలో 435 మంది రైతులకు 21 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. గ్రామములోని రైతులు ఉద్యానవన శాఖ ద్వారా ఇచ్చే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని పామాయిల్ పంటను ఎక్కువమంది రైతులు సాగుచేసి ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జె.జ్యోతి మాట్లాడుతూ పామాయిల్ పంటలో అంతరపంటగా కోకో, కొబ్బరిలో పైనాపిల్ పంట సాగుచేయాలని ఉద్యానవన శాఖద్వారా బిందుసేద్యానికి 5 ఎకరాలు లోపు రైతులకు 90శాతం, 5 నుంచి 10 ఎకరాల లోపు రైతులకు 70శాతం, 10 ఎకరాలకు పైన ఉన్న రైతులకు 50శాతం సబ్సిడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రకరకాల పంటలు సాగుచేస్తున్న రైతులందరు సమిష్టిగా ఉండి “ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్” (ఎఫ్.పి.ఓ.) ఏర్పాటు చేసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తా..

- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరిస్తా..
- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్






**రామచంద్రపురం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తాన ని, వారికోసం త్వరలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కూడా సహకరిస్తానని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలో ప్రముఖ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగుల్లో అపారమైన శక్తి సామర్థ్యం, ఆత్మస్థైర్యం ఉంటుందని వాటిని ఎప్పుడూ కాపాడుకోవాల న్నారు. అవకాశాలు ఇస్తే ప్రతి ఒక్కరు అద్భుతాలు సృష్టించగలరని, దివ్యాంగులు పలుమార్లు నిరూపించారన్నారు. దివ్యాంగుల పట్ల సమాజం సానుకూలంగా ఉండి ప్రోత్సహించాలి అన్నారు. దివ్యాంగులు సైతం అన్ని రంగాల్లో తమ ప్రతిభ కనబరుస్తూ రాణిస్తున్నారన్నారు. త్వరలోనే రామచంద్రపురంలోదివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ద్వారా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ, మాగాపు అమ్మిరాజు, వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపూజి, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, ప్రజాసేన అధ్యక్షులు కాటే సుబ్రహ్మణ్యం, కంచుమర్తి బాబురావు తదితరులు మాట్లాడుతూ సమానత్వం, ఆదరణ ప్రతి దివ్యాంగునికి అందాల్సిన అవసరం ఉందన్నారు. అవకాశాలు కల్పిస్తే దివ్యాంగుల కూడా వారి జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దుతారన్నారు. వారికి కావాల్సింది దయ కాదని, గౌరవం సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంగా వెళితే చర్యలు తప్పవు - ఎస్.ఐ. అర్జున్



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు నుండి మక్కపేట వెళ్లే రహదారిలో బుధవారం ఎస్ఐ అర్జున్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అతివేగంగా వెళ్తున్న వాహనాలను ఆపి ఫైన్లు విధించారు. హెల్మెట్ లేకుండా, పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా, అతివేగంగా వెళ్లినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వాహనదారులను హెచ్చరించారు. అనంతరం వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎస్ఐ పరిశీలించారు...

## తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**గన్నవరం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం మధ్యాహ్నం గన్నవరం మండలంలోని తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి పలు రిజిస్టర్లు, దస్త్రాలను తనిఖీ చేశారు. వివిధ అంశాలకు సంబంధించిన రిజిస్టర్లు, నెలవారి నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలోని ఖాళీ పోస్టులు తదితర వివరాలపై తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన సిబ్బంది అటెండెన్స్, మూవ్మెంట్, బౌండెడ్ లేబర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) అర్జీల రిజిస్టర్లు, డిప్యూటీ తహసీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వ్యక్తిగత రిజిస్టర్లు, మండల సర్వేయర్ల రిజిస్టర్లు, డిస్పాచ్ రిజిస్టర్, పే బిల్, ట్రెజరీ రీకన్సిలేషన్, ట్రెజరీ బిల్ రిజిస్టర్, టూర్ ప్రోగ్రాం, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్, ఆర్ ఓ ఆర్, కోర్టు కేసుల హౌస్ సైట్స్ తదితర రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్లను పెండింగ్ లో ఉంచకుండా ఏ రోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని ఆయన అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు. కలెక్టర్ తో పాటు మండల తహసిల్దార్ కేవీ శివయ్య, డిప్యూటీ తహసీల్దారు భవాని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# అంగవైకల్యం శరీరానికి మాత్రమే ఆలోచనకు కాదు-కొప్పు సత్యనారాయణ ,శ్రీపద్మ (యూఎస్ఏ)

- మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం
- చిన్నారులకు న్యూరో బ్లైడ్ స్టిముబైలేషన్, మరియు బహుమతులు,అందజేత








**మైలవరం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** అంగవైకల్యం శరీరానికి మాత్రమే నసీ, ఆలోచనకు కాదని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ గౌరవసల హాదారు కొప్పు సత్యనారాయణ (యూఎస్ఏ), ట్రస్ట్ గౌరవ అధ్యక్షురాలు శ్రీపద్మ (యూఎస్ఏ) అన్నారు. మదర్ థెరీసా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక భవితసెంటర్ నందు బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొప్పు సత్యనారాయణ,శ్రీపద్మ, మండల విద్యాశాఖ అధికారులు డి. రాజు (1),ఎల్. బాలు (2) హాజరయ్యారు.ఈ సందర్భంగా కోయ సుధ అధ్యక్షతన జరిగిన సభలో కొప్పు సత్యనారాయ ణ ,శ్రీపద్మ మాట్లాడుతూ శారీరక లోపం ఉన్నప్పటికీ దివ్యాంగుల నేడు అన్ని రంగాలలో రానిస్తున్నారని అన్నారు.వారికోసం ప్రత్యేక శిక్షణలు ఉన్నాయని,అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నా రు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఆటపాటలు నిర్వహించారు.దాతలు ఎం.లలితశ్రీ (టీచర్), సుగ్గల చక్రధరరావు,రత్నమాల దంపతులు ఝాన్సీ లక్ష్మీ భాయి సహకారంతో దివ్యాంగులకు భోజనం ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కోయ సుధ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ హెచ్ ఎం నాగలత, భవితసెంటర్ హెచ్ ఎం రాధారాణి, వినయకుమారి,కనక దుర్గ ట్రస్ట్ కార్యదర్శి ఎస్. విజయలక్ష్మి, ట్రస్ట్ సభ్యులు ఝాన్సీ లక్ష్మీబాయి, కె.నాగమణి, కె.కవిత,ధనలక్ష్మి, శ్రీలక్ష్మి,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మినీ గురుకులంలో విద్యార్థినులకు బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్

## -ఉచితంగా బ్లడ్ గ్రూపింగ్ చేయించిన దాత మయూరి శ్యామ్ యాదవ్





**గూడూరు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ వారి వారి బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని శ్రీకృష్ణ సేవా సమితి, తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అధ్యక్షులు డాక్టర్ (బండి శ్యామ్ సుందర్ రావు) మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని మినీ గురుకులం(బాలికలు) నందు మయూరి శ్యామ్ యాదవ్, చెన్నూరు ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సహకారంతో 97 మంది పిల్లలకు బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్(బ్లడ్ గ్రూప్) నిర్వహించి వారి వారి బ్లడ్ గ్రూప్స్ ను తెలియజేయడం జరిగింది. మినీ గురుకులం హెచ్ఎం కెవి.రజనీకుమారి మాట్లాడుతూ పిల్లలందరికీ బ్లడ్ గ్రూప్ టెస్ట్ చేసి వారి వారి బ్లడ్ గ్రూప్స్ ను తెలియజేసిన దాత మయూరి శ్యామ్ యాదవ్ కు కృతజ్ఞతలని, అదేవిధంగా హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య, ల్యాబ్ టెక్నీషియన్ దినేష్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నూర్ భాషా, యమ్.ఎల్.హెచ్.పి చాలీసా ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దాత మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఏదైనా అత్యవసర సమయంలో మీకు రక్తం అవసరమైనప్పుడు మీ బ్లడ్ గ్రూప్ తెలిసి ఉంటే, మీకు తొందరగా రక్తాన్ని అందించే అవకాశం ఉందని కాబట్టి మీరందరూ మీమీ బ్లడ్ గ్రూప్స్ ను తెలుసుకోవడం ఎంత అవసరమని, అందుకోసమే మీ బ్లడ్ గ్రూప్స్ మీకు తెలియాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కెవి రజనీకుమారి, దాత మయూరి శ్యామ్ యాదవ్, హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య వారి సిబ్బంది, ఉపాధ్యాయునులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రతిభకు అంగవైకల్యం అడ్డంకి కాదు - ఎంపిపి గాంధీ,ఎం ఈ ఓ రవీంద్ర






**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ప్రతిభకు అంగ వైకల్యం అడ్డంకి కాదనీ పెనుగంచిప్రోలు మండల ఎంపిపి మార్క పూడి గాంధి, మండల ఎం ఈ ఓ రవీంద్ర నాయక్ అన్నారు. పెనుగంచిప్రోలు లో నీ పడమర బజారు నాన్ భారత సెంటర్( ఎన్ ఆర్ ఎస్ టి సి) మండల పరిషత్ పాఠశాల నందు (చింతల బడి) బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంపిపి మార్క పూడి గాంధీ, ఎం ఈ ఓ రవీంద్ర నాయక్, మండల ఎం పి డి ఓ, జి శ్రీను మండల తహసీల్దార్ శాంతి లక్ష్మి మండల స మై ఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి లు పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ ధైర్యంతో, పట్టుదలతో అంగవైకల్యాన్ని జయించి అద్భుతాలు సృష్టించిన దివ్యాంగుల స్ఫూర్తితో, ప్రతి దివ్యాంగుడు విజయపథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ,సామాజిక,సాంస్కృతిక, ఆర్థిక, ఉపాధి పరంగా దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో స్వామి పుల్లయ్య బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క బాబురావు, ఎంపిటిసి జంగం వీ రమ్మ స్వామి మురళీ కృష్ణ దివ్వెల నాగభూషణం మర్రి ప్రభాకర్, సహిత ఉపాధ్యాయులు, పి. జోయన్ లీల,వి శివ పార్వతి,ఎం ఆర్ సి, సిబ్బంది,సీఆర్పీలు జొన్నలగడ్డ చిన్న గోపాలరావు, బాబు,మరియు పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.అనంతరం పిల్లలకు వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం లో పాల్గొనగా వారికి భోజనాలు ఏర్పాటు చేశారు..

### ఆశాజ్యోతి లో చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం





**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** దేవుడు వీళ్ళను ఇలా ఎందుకు పుట్టించాడు వీళ్ళను చూస్తుంటే నాకు చాలా బాదేస్తుందని కృష్ణా మిల్క్ యూనియన్, విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆవేదన వ్యక్తంచేశారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బుదవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి హేండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ లో వికలాంగుల దినోత్సవం సందర్భంగా ముందుగా వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. వారికి పాలు, బిస్కట్లు, కేక్ లు,అరటి పండ్లు స్వయంగా వారికి అందించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వికలాంగ విద్యార్థులకు బహుమతులను అందించారు.ఆశాజ్యోతి నిర్వాహకులు మరీదు వెంకటస్వామి,మరీదు మాదవీలత ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం ఆశాజ్యోతి లో విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లయన్ తాడి రంగారావు మిల్క్ సొసైటీ సూపర్ వైజర్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 5వ తేదీ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించాలి-పి.వి.నరసింహారావు

- మెగా పీటిఎం 3.1 పై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించిన ఎం ఈ వొ లు





**జి.కొండూరు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** మండల వ్యాప్తంగా ఈ నెల 5వ తేదీన పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి-1 పి.వి.నరసింహారావు వెల్లడించారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో బుధవారం మెగా పీటిఎం 3.1 పై మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎం ఈ వొ-2 ఎం.వీరాస్వామి తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.మెగా పేరెంట్ టీచర్స్ సమావేశా నికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పని సరిగా హాజరయ్యేలా చూడాలన్నారు.

**విద్యార్థుల తల్లిదండ్రులు మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో పాల్గొనాలి:వీరాస్వామి**

ఈ సమావేశంలో విద్యార్థుల ఎలా చదువు తున్నారు,పాఠశాలలో అమలు అవుతున్న కార్యక్రమాల గురించి తల్లిదండ్రులు తెలుసు కోవాలన్నారు.తరగతి ఉపాధ్యాయులను సంప్రదించి విద్యార్థుల ప్రగతి, మార్పులు, పాఠశాల స్థితిగతులు గురించి తెలుసుకోవడానికి తల్లిదండ్రులకు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ ఎంతగానో దోహదపడుతుందని ఎం ఈ వొ-2 ఎం. వీరస్వామి అన్నారు.ఈ మెగా పీటిఎం నందు తప్పనిసరిగా తల్లిదండ్రులు పాల్గొనవల సిందిగా ఎం ఈ వొ విజ్ఞప్తి చేశారు.

# వైభవోపేతంగా శ్రీ అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజ

## -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తన్న, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్





**హైదరాబాద్,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** నేషనల్ హైవే పటాన్ చెరువు పార్కర్ కంపెనీ పక్కన భరత్ పెట్రోల్ పంపు ఎదురుగా శ్రీ అయ్యప్ప స్వామి 18 కార్యక్రమం గా బుధవారం రాజబోయిన సంతోష్ యాదవ్ రాజబోయిన మహేష్ యాదవ్, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ కార్యక్రమం జరిగింది. పెద్దపులి ఈశ్వర్, రాజబోయిన కుమార్ యాదవ్, హరిహరన్ గురుస్వామి, రాజబోయిన సాయిబాబా యాదవ్, రాజబోయిన కృష్ణ యాదవ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగిందని అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు అందరి పైన ఉండాలని అందరూ సంతోషంగా ఉండాలని వారు కోరుకున్నారు పూజా కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, పాములేటి యాదవ్, వంశీ యాదవ్, అందెల కుమార్ యాదవ్, శ్రీశైలం ముదిరాజ్, రాజు యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో అరాచకానికి కాలం చెల్లింది : శాసనసభ్యులు యార్లగడ్డ





**గన్నవరం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా వేళ్ళూనుకున్న అరాచకాలకు, ప్రైవేటు పంచాయతీలకు చరమగీతం పాడిన గన్నవరం ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ప్రజల ఆకాంక్షల మేరకు గన్నవరాన్ని అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. విజయ-వాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో బుధవారం ఉదయం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. రూ. 78 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో 1.28 లక్షల లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, రూ. 6 లక్షలు గ్రామపంచాయతీ నిధులు, రూ. 6లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన క్రికెట్ బాక్స్ నిర్మాణానికి, రూ. 20.60 లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన ఐదు సిమెంట్ రోడ్లకు వెంకట్రావ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరంలో అరాచక పాలన అంతమయి అభివృద్ధి పాలన సాగుతుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు సహకారంతో గత పాలకులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని ప్రభుత్వ భూములు ఆక్రమిస్తుంటే స్థానికులు చోద్యం చూస్తుండటం సరికాదన్నారు. గతంలో పనిచేసిన తాసిల్దారులు అక్రమార్కులకు సహకరించి కోట్ల రూపాయల కూడ పెట్టారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలను అడ్డుకోవాల్సిన బాధ్యత స్థానికులపై ఉందన్నారు. ఆక్రమణలపై అధికారులకు లేదా తమ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని యార్లగడ్డ కోరారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను విడగొట్టేందుకు ప్రభుత్వం కమిటీ నియమించిందని ఆక్రమణల వివరాలను కమిటీకి అందజేయాలని ప్రజల కు సూచించారు. గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు పలు చోట్ల గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేసిన యార్లగడ్డ ఈ మేరకు గన్నవరం నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పి.నైనవరం గ్రామంలో కృష్ణా యూనివర్సిటీ పీజీ సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానికుల విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ కోలిండియా సంస్థ యాజమాన్యంతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులు తెచ్చేందుకు ప్రయత్నిస్తానని, లేదా ఎంపీతో మాట్లాడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య, మాజీ ఎంపీపీ తోడేటి రూబెన్, ఎంపీటీసీ జోగా శివకుమారి, నాయకులు కోనేరు సందీప్, మండల రాజేష్, నాయక్, శ్రీనివాస్, వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలందించి ప్రభుత్వం చే గుర్తింపు పొందిన పలువురికి సత్కారం







**గూడూరు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ప్రగతి సేవా సంస్థ మరియు శ్రీ కృష్ణ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు గూడూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మరియు బీసీ టీవీ మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది విధి నిర్వహణ లో ఉత్తమ సేవలు అందించినందుకు, డిశంబర్ 1 వ తేదీన ప్రపంచఎయిడ్స్ డే సందర్భంగా, విజయవాడ లోని, తుమ్మలపల్లి కళాక్షేత్రములో, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖమాత్యులు సత్యకుమార్ యాదవ్ చే ఉత్తమ ప్రశంస పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2010 నుంచి సిబ్బంది అంతా ఐకమత్యంతో కలిసి పనిచేయడం వలనే ఈ ఘనత దక్కిందని ఇది సాధారణ విజయం కాదని ముమ్ముందు ఇలాంటి అవార్డులు ఎన్నో అందుకోవాలని అభిలాషించారు. శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఎప్పుడైనా యాక్సిడెంట్ అయినప్పుడు గాని, ఆపరేషన్ చేయునప్పుడు గాని, డెలివరీ సమయంలో గాని రక్తం చాలా అవసరం అవుతుందనీ, ఆ సమయంలో రక్తం బ్లడ్ బ్యాంక్ లో అందుబాటులో లేకపోతే ప్రాణం పోయే అవకాశం ఉన్నదన్నారు. దానిని గుర్తించి బ్లడ్ బ్యాంక్ డాక్టర్ మరియు వారి సిబ్బంది కృషి చేసి రక్త దానం చేస్తే కలిగే ప్రయోజనాలను వివరించి తద్వారా ఎక్కువ రక్తాన్ని సేకరించిన దానిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ పెర్ఫామెన్స్ అవార్డ్ ఇవ్వడం చాలా శుభ పరిమాణం అని మయూరి శ్యామ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు ,పిల్లల శ్రీనివాసులు ,పోతిరెడ్డి పెంచలయ్య ,నాగరాజు ,నాగేంద్ర ,డాక్టర్స్ , మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుని ఘటనలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని వినతి



**కాకినాడ, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణంగా తుని ఏరియా ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న పి. పద్మావతిని విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు దారి చేశారు. ఈ విషయమై బుధవారం ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.స్వామిబాబు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శి ఏ. పద్మావతి, కార్యదర్శి ఎస్.ఎం.వల్లి, ట్రెజరర్ టి. రాణి తదితరులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్వామి బాబు మాట్లాడుతూ గత నెల 27న తుని ఏరియా హాస్పిటల్ సర్జరీ కేసు ఘటనలో, స్టాఫ్ నర్స్ విధులలో నిర్లక్ష్యం వహించిందని సర్వీసు నుంచి తొలగించడం సరికాదన్నారు. ఆపరేషన్ థియేటరులో స్టాఫ్ నర్స్ సహాయకురాలిగా మాత్రమే ఉంటుందనీ, డాక్టర్ ఇచ్చిన ఆదేశాలను పాటించడం తప్ప సొంత నిర్ణయం ఏమి ఉండదన్నారు. ఆమె 13 ఏళ్ళ సర్వీస్ లో ఎటువంటి రిమార్క్ లేదనీ. స్టాఫ్ నర్స్ అభ్యర్థన మన్నించి సమగ్ర విచారణ జరిపి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను, మానసిక వేదనను పరిగణనలో తీసుకొని ఆమెకు పునర్ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించినట్టు స్వామిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం, జగ్గంపేట, తుని, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, పెదపూడి, ప్రత్తిపాడు, రౌతులపూడి, తాళ్లరేవు ఆసుపత్రుల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు..

# వీరవల్లి భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** వీరవల్లి గ్రామంలో గల బాపులపాడు మండల భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అదితిగా పాల్గొన్న గ్రామ ప్రముకులు గుండపనేని ఉమ వరప్రసాద్ మాట్లాడుతూ భవిత కేంద్రాలు అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని, జీవితంలో వికలాంగతనం లోపంగా భావించకుండా విద్యార్థులు గొప్ప స్థానలకు ఎదగాలి అని ఎంతో మందికి ఆదర్శంగా ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అజయ్ లంక, మండధి రవీంద్ర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188